ప్రజాశక్తి
శనివారం 16 సెప్టెంబర్ 2023 8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా

ప్రజలకు చేరువగా వైద్యం

మెడికల్ కళాశాల ప్రారంభోత్సవంలో మంత్రి రోజా



మచిలీపట్నం వైద్య కళాశాల ప్రారంభోత్సవంలో మంత్రి రోజా, ఎంఎల్‌ఎ పేర్ని, కలెక్టర్ రాజాబాబు తదితరులు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ప్రతివ్యక్తి తప్పని సరిగా కోరుకునేది విద్య, వైద్యం, సంక్షేమమని, వాటికే ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక యువజన సర్వీసుల శాఖ, కృష్ణాజిల్లా ఇన్చార్జ్ మంత్రి ఆర్కె రోజా అన్నారు. జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో రూ.550 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలను శుక్రవారం విజయనగరం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. మచిలీపట్నం నుండి జరిగిన కార్యక్రమంలో మంత్రి రోజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం రోజా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల కుటుంబాలలో తాను ఒక సభ్యుడిగా ఉన్నాననే భావన కలిగిస్తూ దేశంలోనే వైద్య రంగానికి ముఖ్యమంత్రి జగన్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాలను 15 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించినట్లు తెలిపారు. విశాలమైన తరగతి గదులు, ప్రయోగశాలలు, హాస్టల్ వసతి ఎంతో ఆధునిక వసతులతో పటిష్టంగా నిర్మించినట్లు చెప్పారు. ప్రైవేట్ మెడికల్ కళాశాలలను తలదన్నేవిధంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల అన్ని సౌకర్యాలతో రూపుదిద్దుకోవడం సిఎం కార్యదక్షతకు నిదర్శనమన్నారు. మాజీ మంత్రి, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం రెండు అడుగులు వేస్తే, తన తండ్రిని ప్రేరణగా తీసుకొని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాలుగడుగులు వేస్తున్నారని అన్నారు. వైఎస్ఆర్ హయాంలోనే కృష్ణాజిల్లాకు కృష్ణా యూనివర్సిటీ మంజూరైందని గుర్తుచేశారు. అలాగే సముద్ర తీర ప్రాంతంలోని అనేక గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు నిధులు విడుదల చేసిన ఘన కూడా ఆయనకే దక్కుతుందన్నారు. తన నియోజకవర్గంలో ప్రజలకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డికి కతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు.

చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కరణ : కలెక్టర్ రాజాబాబు

మచిలీపట్నంలో వైద్య కళాశాల ప్రారంభోత్సవం యావత్ జిల్లా చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టమని, సువర్ణ (మిగతా 6లో)

అగ్రిగోల్డ్ బాధితుల అరెస్టు

వన్‌టౌన్ పిఎస్‌కు తరలింపు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో తలపెట్టిన శంఖారావం దీక్షకు రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వస్తున్న అగ్రిగోల్డ్ ఏజెంట్లు, కస్టమర్లను ఎక్కడి కక్కడ పోలీసులు అరెస్టుచేసి పలు స్టేషన్లకు తరలించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం అనంతపురం, నంద్యాల నుండి వస్తున్న తొమ్మిదిమంది మహిళలను, ఆరుగురు పురుషులను వన్‌టౌన్ తారాపేట రైల్వే స్టేషన్ ప్రాంతంలో వన్‌టౌన్ పోలీసులు అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. నగరంలో 144వ సెక్షన్ అమలులో ఉండటమే గాక, అగ్రిగోల్డ్ నిర్వహించే కార్యక్రమం తలపెట్టవద్దని ఇంతకు ముందే పోలీసు అధికారులు చెప్పిన విధంగా పలు స్టేషన్ల సిఐలు ఏజెంట్లు, కస్టమర్లు శంఖారావం దీక్షకు వెళ్లకుండా అడ్డుకున్నట్లు వన్‌టౌన్ సిఐ సురేష్ రెడ్డి తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులు, సిపిఐ నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావును కూడా వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి సిసిఎస్ పోలీసుల అదుపులో ఉంచారు. సాయంత్రం పూచీకత్తుపై విడుదల చేశారు. అలాగే పశ్చిమ నియోజకవర్గానికి చెందిన అగ్రిగోల్డ్ ఏజెంట్,



స్టేషన్లో బాధితులు

నాయకుడు కోరాడ రాంబాబును గత రాత్రి టూటౌన్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావును కూడా హౌస్ అరెస్టు చేసినట్లు టుటౌన్ సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.

అరెస్టులకు సిపిఎం ఖండన

ముందస్తు అరెస్టులను సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ ఖండించారు. రాంబాబుతోపాటు పలువురుని అరెస్టు చేశారని, వారందరినీ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముందస్తుగా అరెస్టయిన కోరాడ రాంబాబును సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు పరామర్శించారు. అరెస్టును తీవ్రంగా ఖండించారు.



రాంబాబును పరామర్శిస్తున్న సత్యబాబు



కొండ రాళ్ల తొలగింపు పనులను పరిశీలిస్తున్న ఆలయ ఇఓ భ్రమరాంబ, చైర్మన్ కర్నాటి రాంబాబు; కుమ్మరిపాలెం వైపు బారికేడ్లు పెట్టి వాహనాలు నిలిపివేస్తున్న పోలీసులు (అంతర్‌చిత్రంలో)

కొండ రాళ్లు తొలగింపు ప్రారంభం

ట్రాఫిక్ మళ్లింపు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గగుడి దుర్గాఘాట్ దిగువన కేశఖండన శాల సమీపంలో ఇటీవల భారీ వర్షాలకు విరిగిపడిన కొండ చరియలను తొలగించిన అధికారులు మరికొన్ని చర్యలకు శ్రీకారం చుట్టారు. కొండ చరియలు విరిగిపడిన ప్రదేశం వద్దే పడిపోవటానికి సిద్ధంగా ఉన్న కొండ రాళ్లను దేవదాయ శాఖ నియమించిన టెక్నికల్ కమిటీ సూచనల మేరకు వాటిని తొలగించే చర్యలను అధికారులు శుక్రవారం ప్రారంభించారు. ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహనాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్లు లింగం రమాదేవి తదితరులు పరిశీలించారు. పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.

దుర్గగుడి వైపు వాహనాల రాకపోకలు నిలిపివేత : సిఐ సురేష్ రెడ్డి

కొండ రాళ్ల తొలగింపు నేపథ్యంలో గొల్లపూడి, భవానీపురం, విద్యాధరపురం కుమ్మరిపాలెం నుంచి వన్‌టౌన్ కాళేశ్వరరావు మార్కెట్ వైపు వెళ్లే వాహనాలను మళ్లిస్తున్నట్లు వన్‌టౌన్ సిఐ సురేష్ రెడ్డి తెలిపారు. కాలినడకన వెళ్లే వారికి కూడా అనుమతి లేదని తెలిపారు. హైదరాబాద్, గొల్లపూడి, భవానీపురంవైపు నుండి వచ్చే వాహనాలను భవానీపురం దుర్గా వద్ద నుండి ఫ్లైఓవర్ మీదుగా మళ్లిస్తున్నట్లు తెలిపారు. విద్యాధరపురం కుమ్మరిపాలెంనకు చెందిన వారు సితార, సొరంగం, చిట్టినగర్, శ్రీనివాసమహల్, వన్‌టౌన్, (మిగతా 6లో)

సివిల్స్ మెయిన్స్ పరీక్షలు ప్రారంభం

మొదటి రోజు 61 మంది హాజరు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ కళాశాలలో శుక్రవారం సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈసందర్భంగా నగరంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటుచేశారు. మొత్తం 171 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, 161 మంది హాజరయ్యారు. పరీక్షను జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పరిశీలించారు. హాజరైన 161 మందిలో ముగ్గురు ప్రత్యేక స్పెషల్ కేటగిరి అభ్యర్థులు కావడంతో వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. పరీక్ష శని, ఆదివారాలు కూడా జరుగనుంది. ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు పేపర్ -1 పరీక్ష జరిగింది. శనివారం ఉదయం, మద్యాహ్నం రెండు షిప్టులుగా పరీక్ష జరుగనుండటంతో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పరీక్షా కేంద్రం అధికారులు తెలిపారు. పరీక్షల నిర్వహణకు 26 మంది ఇన్విజిలేటర్లు, ఐదుగురు అసిస్టెంట్ సూపర్‌వైజర్లను నియమించారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు శ్రీకారం

ఎంఎల్‌ఎ విష్ణు, జెసి సంపత్

వార్త 6లో

నూతన పింఛన్లు అందజేత

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతనంగా మంజూరైన 99 నూతన పెన్షన్‌లను శుక్రవారం సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాడిశ పాపారావు పంచాయతీ కార్యదర్శి జి. శ్యాం బాబు వార్డు సభ్యులు గుజ్జర్లపూడి రాంబాయి ఇంటూరీ ప్రవీణ్ కె.వి.ఆర్ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తుల వెంకట నర్సు సచివాలయ కన్వీనర్ పంద్రకోల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు మలాథిన్ స్ప్రే

ప్రజాశక్తి - గంపలగూడెం: శుక్రవారం గంపలగూడెంలో దోమల నివారణకు మలాథిన్ స్ప్రే సర్పంచ్ కోటప్పలమ్మ ప్రారంభించారు. దోమల బెడద పెరిగినందున ప్రజలు సీజనల్ వ్యాధులకు గురవుతున్నట్లు తెలియడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో జి శ్రీనివాస్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

ప్రజాశక్తి- తిరువూరు : నందిగామ బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాది కోట రాజుపై నందిగామ రూరల్ సిఐ అన్యాయంగా, అక్రమంగా దాడికి పాల్పడినందుకు నిరసనగా తిరువూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం విధులు బహిష్కరించి కోర్టు ముందు ధర్నా చేశారు. సిఐపై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేసన్ అధ్యక్షులు సంకురాత్రి జనార్ధనరావు, ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి అంజనరెడ్డి, న్యాయవాదులు రాజవరపు శ్రీనివాసరావు, అత్తులూరు శ్రీనివాసరావు, చింతలవెంకటరెడ్డి, రాంమోహన్ రాజు, జీవన్ బాబు, సింగ్, రమేష్ బాబు, ఆనంద్ స్వరూప్, కుమార్, నాగేంద్ర ప్రసాద్, మాదవరావు, రాజేంద్ర బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యం ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రూపాయి ఖర్చు లేకుండా ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కష్ణప్రసాదు పేర్కొన్నారు. రెడ్డిగూడెం మండలంలోని కూనపరాజుపర్వ గ్రామంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. ప్రజల అనారోగ్య సమస్యలను గుర్తించి దానికి తగు వైద్య సేవలను అందించాలన్నారు.

గంపలగూడెం: శుక్రవారం గంపలగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ కోట పుల్లమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటా తిరిగి ప్రతి సభ్యుని ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుంటారు. జగనన్న ఆరోగ్య యాప్లో పొందుపరుస్తారు. ఈ నెల 15వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరగనున్న ఈ పరిశీలన అనంతరం, వచ్చే నెల 30వ తేదీ వరకు గ్రామాల్లో జగనన్న సురక్ష ఆరోగ్య క్యాంపులు నిర్వహించనున్నట్లు స్థానిక ఎంపిడిఒ వైపి.రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారిని శతి ఈవో జి శ్రీనివాసరెడ్డి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

జగ్గయ్యపేట: రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశములను అనుసరించి జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిధిలో ఈనెల 15 నుండి 29 వరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ మల్లేశ్వర రావు తెలిపారు. ప్రతి సచివాలయ పరిధిలో హెల్త్ సెక్రెటరీలు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు మరియు వైద్యాధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందించు చికిత్సల వివరములు, ఆసుపత్రుల వివరములు వివరిస్తారని తెలిపారు.అక్టోబర్ 10 న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద వైద్య అధికారులచే హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పెనుగంచిప్రోలు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పెనుగంచిప్రోలు సచివాలయం2 పరిధిలో శుక్రవారం గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజని పంచాయతీ కార్యదర్శి జి శ్యాం బాబు ప్రాథమిక వైద్యశాల ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ క్యాంపులలో ఆరోగ్యశ్రీ ఉచిత పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితముగా అందజేస్తారని కాబట్టి ఈ సదవకాశాన్ని సద్వినియం చ్టేసుకోవాలని కోరారు.

కొనసాగుతున్న దీక్షలు

ప్రజాశక్తి - వత్సవాయి : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా వత్సవాయి మండల టిడిపి నాయకులు నిరాహార దీక్షలో కూర్చున్నారు. మండల అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు ఆధ్వర్యంలో వడ్లమూడి రాంబాబు, నెల్లూరి శ్రీనివాసరావు, పెద్ది రామారావు, చిట్టూరి రమేష్, ఆవుల రామారావు, ఉప్పుగండ్ల రాధాకష్ణ, కనతాల రామకష్ణ,చావ నాగేశ్వరరావు, బొల్ల వెంకటేశ్వరరావు, మొగపర్తి కోటేశ్వరరావు, తదితరులున్నారు. వీరికి పార్టీ కండువా కప్పి టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడారు. దీక్షకు సంఘీభావం తెలిపిన వారిలో మల్లెల గాంధీ, జొన్నలగడ్డ రాధాకష్ణమూర్తి, తదితరులున్నారు. **తిరువూరు :** మండలంలోని లక్ష్మీపురం వై జంక్షన్ వద్ద రిలే నిరాహారదీక్ష పెట్టారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జీ శావల దేవదత్తు, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు పూల మాలలు వేసి దీక్షను ప్రారంభించారు. **వన్‌టౌన్ :** బుద్దా వెంకన్న కార్యాలయంలో 'బాబుతో నేను' పేరిట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం మూడవ రోజు కొనసాగాయి. పశ్చిమ టిడిపి కార్యాలయంలో జరుగుతున్న నిరాహారదీక్షలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్ పాల్గొన్నారు. విజయవాడ ఎంపీ కేశినేని నాని ఆదేశాల మేరకు తెలుగు దేశం (ఐ టిడిపి) నాయకులు గూడేల ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో చిట్టినగర్‌లోని శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు**మైలవరం :** రిలే నిరాహార దీక్షలు మూడో రోజు అయిన శుక్రవారం మైలవరంలో కొనసాగింది. ఈ దీక్ష శిబిరాన్ని టిడి పి రాష్ట్ర కార్యదర్శి గన్నె ప్రసాద్ (అన్న) సందర్శించి సంఘీ భావం తెలిపారు. . **జగ్గయ్యపేట :** జగ్గయ్యపేట నియోజకవర్గం ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ ఏర్పాటు చేసిన నిరాహార దీక్షలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండలంలో వివిధ గ్రామాల తెలుగు యువత నాయకులు శుక్రవారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్ష శిబిరాన్ని స్థానిక తెదేపా నేతలతో కలిసి సందర్శించి దీక్షలో కూర్చున్న తెలుగు యువత నాయకులకు కష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ బందరు పార్లమెంటు సభ్యులు కొనకల్ల నారాయణరావు కండువాలు కప్పి దీక్షను ప్రారంభించి సంఘీభావం తెలిపారు. **నందిగామ :** లింగాలపాడు లక్ష్మమ్మ అమ్మవారి దేవస్థానంలో టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగాలపాడు నుంచి అడవి రావులపాడు వరకు పాదయాత్ర నిర్వహించారు. రామన్నపేట రహదారిపై రాస్తారోకో చేశారు. జనసేన నాయకులు, కార్యకర్తలు పాదయాత్రకు మద్దతు ఇచ్చారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరస్వామిన్ తోట నాగమల్లేశ్వరరావు (బుజ్జి) ఉన్నం అప్పారావు, చెరుకూరు వాసుదేవరావు, చెరువుకొమ్ముపాలెం, తదితర గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.**(ప్ర.వి) ఇబ్రహీంపట్నం:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం కొండపల్లిలో ఆంధ్ర పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన బాబుతో నేను రిలే నిరాహార దీక్షలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేశినేని చిన్ని మరియు మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. **పెనుగంచిప్రోలు :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన తెలుగు మహిళలు శుక్రవారం రాత్రి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.



వన్‌టౌన్‌లో టిడిపి నాయకులు దీక్ష

బాలికను వేధించిన కేసులో జైలు

ప్రజాశక్తి - విజయవాడ : బాలికను వేధింపులకు గురిచేసిన కేసులో నిందితులకు 2 సంవత్సరాల కఠినకారాగార శిక్షా, జరిమానా విధిస్తూ విజయ వాడ పోక్సో కోర్ట్ స్పెషల్ జడ్జి డా. ఎస్. రజిని తీర్పు నిచ్చారు. టూటౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్.ఎల్.ఎన్. మూర్తి సదరు ఘటనపై దర్యాప్తు చేసి 2017 జులై 29న నిందితులైన భవానిపురం సెంటర్ మసీద్ వీధికి చెందిన షేక్ అరీఫ్, టూటౌన్, బురడా వారి వీది కి చెందిన పటాన్ నాగూర్ మీరా లను అదుపులోనికి తీసుకుని అరెస్ట్ చేశారు. విచారణ అనంతరం నిందితులపై నేరం ఋజువైనందున శుక్రవారం విజయవాడ జడ్జి డా. ఎస్. రజిని, నింది తులు షేక్ అరీఫ్‌కు 2 సంవత్సరాల కఠినకారాగారశిక్షా , రూ.15,000 జరిమానా , పటాన్ నాగూర్ మీర్‌కు 2 సంవత్సరాల కఠినకారాగారశిక్షా , రూ.10 వేలు జరిమానా విధిస్తూ, సదరు బాధిత బాలికకు జరిమానా నుండి రూ.20వేలు, రూ.50వేలు నష్టపరిహారం వచ్చేవిధంగా చూడాలని డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ వారిని ఆదేశించడం జరిగింది. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ జి.నాగి రెడ్డి, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్, అప్పటి టూటౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్.ఎల్.ఎన్.మూర్తి, సి.యమ్.ఎస్. సిబ్బంది పర్య వేక్షణలో ఎనిమిది మంది సాక్షులను విచారించారు.

ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: కేతనకొండ గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ముస్లిం ఏరియాలో ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మోగులూరి ఎలీషా మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధికి, చేతి వత్తి నైపుణ్యతను పెంపొం దించడానికి ఈ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కుట్టు శిక్షణలో మూడు నెలలు వారికి ఉచితంగా తర్ఫీదును, సర్టిఫికెట్లు ఉచితంగా కుట్టుమిషన్, కొం త ఆర్థికసాయం ఇవ్వనున్నట్లు అమెరికా దేశము నుండి వచ్చిన ముఖ్య అతిథులు సహాయకులు బ్రదర్ నాథన్, లిండ్సేలు తెలియజేశారు.

కుంకుమ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానం నందు శ్రీ అమ్మవారి స్వామి వార్ల దర్శనార్థంకు విచ్చేసిన భక్తులకు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహనాధికారి దర్భముళ్ల భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు కుంకుమ ప్రసాదాన్ని ప్యాకెట్ల రూపంలో శుక్రవారం పంపిణీ చేశారు. శుక్రవారం సందర్భంగా వివిధ వర్ణముల పూలతో ఆలయ ప్రాంగణం అలంకరించారు. అమ్మవారి దర్శనార్థం విశేషంగా విచ్చేసిన భక్తులు అమ్మవారికి సారె సమర్పించి, అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్నారు. నిత్య ఆర్జిత సేవలైన శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, శ్రీచక్రనవావరణార్చన, చండీ హోమం, శాంతికళ్యాణం మరియు ఇతర సేవల యందు విశేషంగా పాల్గొని, శ్రీ అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్నారు.



కుంకుమ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఆలయ ఇఓ భ్రమరాంబ, చైర్మన్ కర్నాటి రాంబాబు

పలుచోట్ల ఇంజినీర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల పరిధిలో గల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఇంజనీర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. కళాశాల పాలకవర్గ కార్యదర్శి కె.రామ్మోహన్‌రావు జ్యోతి వెలిగించి కార్యక్రమం ప్రారంభించారు. కళాశాల సిఇసి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు ఇంజనీరింగ్ బ్రాంచ్‌లకు సంబంధించిన విద్యార్థులు సజనాత్మకతను మేళవించి పలు ప్రాజెక్ట్‌లను ప్రదర్శించారు. అంతే కాకుండా ఈ సందర్భంగా సిఇసి డిపార్ట్‌మెంట్ విద్యార్థులకు ఐఇటి ఈ స్టూడెంట్ ఫోరమ్‌ను ప్రారంభించారు. విద్యార్థులు ఈ ఫోరమ్ ద్వారా నూతన సాంకేతిక అంశాలపై అవగాహనతో పాటు, వర్క్‌షాప్స్‌లో పాల్గొన వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయవాడ1.ఐఇటిఇ సెంటర్ చైర్మన్ డాక్టర్ బి.రాజశేఖర్ మాట్లాడారు. **వన్‌టౌన్:** కొత్తపేటలో గల పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో శుక్రవారం ఇంజనీర్స్ డేను ఎంతో వైభవంగా నిర్వహించారు. ఆంధ్రా టెక్ లీగ్ సి.ఈ.ఓ. విశాఖపట్నం నల్లమిల్లి వెంకటరెడ్డి అధ్యక్షతన భావి భవిష్యత్ తరాలకు టెక్నాలజీని అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో వారి బంద సభ్యులు ఐ. వేణుకుమార్, కె, మల్లేష్, కె యామిని పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాలలో జోనల్ స్థాయిలో వివిధ జిల్లాలలోని పాఠశాలల విద్యార్థులకు కోడ్-ఓ-త్సవ్, 3 డి నిర్మాణ్, చిట్టీ-ప్రో వంటి అంశాలపై అవగాహన కల్పించి ప్రాజెక్ట్స్ ఏర్పాటు చేసి వారికి పోటీలు నిర్వహించారు. **నందిగామ :** 4వ వార్డు కౌన్సిలర్ మారం అమరయ్య, అన్నవరపు వెంకటేశ్వరరావు 2వ సచివాలయం ఇంజినీరింగ్ విభాగం సిబ్బందిని సన్మానించారు. **జగ్గయ్యపేట :** ఇంజనీర్స్ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఐటి వింగ్ చైర్మన్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఎంతో మంది ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉచితంగా ట్రైనింగ్ ఇస్తున్న చక్కా సూర్య ప్రకాష్ గుప్తా(నాని) ని వారి స్వగహంలో కష్ణా జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం సేవా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించి ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. కృష్ణా జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం సమైక్య సేవా కమిటీ చైర్మన్ కాకరపర్తి సోమేశ్వరరావు, వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ కొత్త కష్ణా రావు, పేరూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో శుక్రవారం ఇంజనీర్స్ డే వేడుకలను మైలవరంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లయన్ ఇంజనీర్ ఆర్.వి. ఎస్.లక్ష్మణరావు, వేగి జనార్ధన రావు లను ఘనంగా సన్మానించారు. అనంతరం లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వర మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం సెక్రటరీ చలువాది గుప్తా హరీష్ కుమార్, ట్రెజరర్ తిమ్మన దినేష్ బాబు, గ్యాట్ ఏరియా లీడర్ సిహెచ్.బాలగోపాల్ రెడ్డి, మెంబర్షిప్ చైర్ పర్సన్ టి. వెంకటేశ్వరరావు (మాస్టారు), లయన్స్ మెంబర్లు కోట పుల్లారెడ్డి, పాల్గొన్నారు. **తిరువూరు :** తిరువూరు శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని అధ్యాపకులు, విద్యార్థులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలోని విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళ ర్పించారు. కళాశాల చైర్మన్ పసుమర్తి వెంక టేశ్వరావు సివిల్, సమాజంలో ఇంజనీర్ల పాత్ర గురించి వివరించారు. ఈ సందర్భంగా సాంస్కతిక కార్యక్రమాలు, ఆకట్టుకున్నాయి. వివిధ పోటీలు నిర్వహించి బహుమతులందజేశారు. **ఇబ్రహీంపట్నం :** ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నందు ఈరోజు భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 163 వ జయంతి సందర్భంగా ఇన్వెస్ట్ డే జరిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే రామకృష్ణయ్య విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మరియు వివిధ విభాగాధిపతులు కళాశాల ప్రాంగణంలో గల మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేశారు.



ఇబ్రహీంపట్నంలోని ఆర్కె ఇంజినీరింగ్ కళాశాలలో వేడుకలు



కంచికచర్ల అమ్రిత సాయిలో ...

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
శనివారం 16 సెప్టెంబర్ 2023

పంటలు మునిగిపోతున్నాయ్... ఆదుకోండి

గుడివాడలో రైతుల ధర్నా



ఆర్‌డిఒ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న రైతులు

ప్రజాశక్తి-గుడివాడ: డ్రైనేజీలు బాగు చేయకపోవటం వల్ల వరి పంట పొలాలు ముంపునకు గురై ఇబ్బందులు పడుతున్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సొంటి ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. పెద్ద ఎరుకపాడు, బేతవోలు పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ గుడివాడ డ్రైనేజీ కార్యాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పొలాలు మునిగి ఎకరానికి రైతు సుమారు 10 నుంచి 12 వేల రూపాయలు వరకు నష్టపోయిన పరిస్థితి ఉందన్నారు. ఇప్పుడు మళ్లీ మొలక వచ్చాక ఎక్కువ వర్షాలు కురిసిన రీత్యా పంటకాల్వలోకి నీరు విపరీతంగా వదలటం రీత్యా ఆ నీరు అని డ్రైనేజీల్లో దిగి డ్రైనేజీ నుంచి పొలాలను ముంచే పరిస్థితి ఉందన్నారు. రైతుల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని, అట్లాగే డ్రైనేజీలకి అడ్డంగా ఉన్న ఏరియాలో చెట్లు గాని తూడు గాని తొలగించే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంపై డ్రైనేజీ కార్యాలయంలో ఇవ్వడం జరిగింది. అనంతరం ఎంఎల్‌ఏ కార్యాలయంలో, ఆర్డీవో కార్యాలయాల్లో రైతుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో ప్రధానంగా చంద్రయ్య డ్రైన్ కింద బేతవోలు, పెద్ద ఎరుకపాడు గ్రామాల్లో ఈ రెండిట్లోనూ సుమారు 1500 ఎకరాలు ప్రతిసారి ముంపునకు గురవడం రైతాంగం పంట నష్టపోవడం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదిక రైతులను ఆదుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. చంద్రయ్య కాలువ పూడికను తీసి వర్షం భావంతో ముంపునకు గురై దెబ్బతిన్న పెద్ద ఎరుకపాడు బేతవోలు ప్రాంతంలోని పంట పొలాలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలనికోరారు. ఈ కార్యక్రమంలో రైతులు మండపాక ఈశ్వరరావు, కోట శ్రీను, భోగాది నాగేశ్వరరావు. కెబిసి పున్నయ్య, కెఎ ఆంజనేయులు, ఆర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

కృష్ణాజిల్లా సమగ్రాభివృద్ధికి బాటలు : కలెక్టర్

ప్రజాశక్తి-అవనిగడ్డ: బందరు పోర్టుకు శంకుస్థాపన మచిలీపట్నం మెడికల్ కళాశాల ప్రారంభం ద్వారా విభజిత కృష్ణాజిల్లా సమగ్ర అభివద్ధికి సీఎం జగన్మోహన్ రెడ్డి బాటలు వేశారని కష్ణాజిల్లా కలెక్టర్ పి రాజబాబు అన్నారు. శుక్రవారం అవనిగడ్డలో నూతనంగా నిర్మించిన తాసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఎమ్మెల్యే రమేష్ బాబు జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్‌తో కలసి రూ 90 లక్షల వ్యయం నిర్మించిన తాసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బందరు పోర్టు నిర్మాణం ప్రారంభించి జిల్లా ఆర్థిక అభివద్ధికి మెడికల్ కళాశాల ప్రారంభించి ప్రజల ఆరోగ్య అభివద్ధికి సహకారం చేశారన్నారు జిల్లా ప్రజలకు మచిలీపట్నంలో అధునాతన సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ అందుబాటులోకి వచ్చిందన్నారు. స్పందన కార్యక్రమంలో పరిష్కారం కాని సమస్యలు జగనన్నకు చెబుదాం వేదికగా శాఖల సమన్వయంతో పరిష్కారం చేస్తామన్నారు. ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు విస్తత కషి చేస్తున్న సీఎం జగన్ రాష్ట్రంలో ఐదు మెడికల్ కళాశాలలో ప్రారంభించారని తెలిపారు. చంద్రబాబు అరెస్టుతో పవన్ కళ్యాణ్ కు పొత్తు ప్రకటనకు దారి దొరికింది అన్నారు. ఈ సందర్భంగా తొలుత తాసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ప్రారంభించ గా శిలాఫలకాన్ని ఎమ్మెల్యే రమేష్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ తాసిల్దార్ ఎస్ వి ఎల్ రామకష్ణ, ఎంపీడీవో మర్యాద దేవి, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, అవనిగడ్డ, తుంగలవారిపాలెం, దక్షిణ చిరువాలంక సర్పంచులు గోరుముచ్చు ఉమా, తుంగల వాసుదేవరాజు, సనక సుబ్రహ్మణ్యం, వైస్ ఎంపీపీ పులిగడ్డ విజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసరాలు అందజేస్తున్న మానవతా సభ్యులు

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

మానవతా దృక్పథంతో స్పందించి సహాయ సహకారాలు అందించిన దాతలు అభినందనీయమని మానవత రాష్ట్ర చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు. హనుమాన్ జంక్షన్ లోని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదిత్య బదిరుల పాఠశాలకు మానవత జిల్లా సెక్రెటరీ వడ్డీ రాజేశ్వరరావు, రాధా లక్ష్మీదేవి దంపతులు నిత్యవసర సరుకులను శుక్రవారం అందజేశారు. గడ్డం వీరరాఘవయ్య జ్ఞాపకార్థం నూజివీడులో ఉంటున్న వారి కుమారుడు నరసింహారావు మానవత సభ్యులైన వారి చెల్లెలు వడ్డీ రాధా లక్ష్మీ దేవి చేతుల మీదుగా ప్రిన్సిపల్ ఆకుల వెంకటనారాయణకు అందించారు. నిత్యావసర సరుకులు అందించిన దాత నరసింహారావును జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్ష కార్యదర్శులు కూరెళ్ళ సుబ్బాచారి, కళ్ళేపల్లి నారాయణరావు ,ట్రెజరర్ పాబొలు గణేష్ బాబు, డైరెక్టర్లు వేగిరెడ్డి సూర్యనారాయణ, కొట్నాని రామచంద్రరావు, పివీఎస్ చలం, కెవి సుబ్బాచారి, దయాల ప్రభాకర్ రావు, జి.జయ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు అందని జీతాలు

ప్రజాశక్తి ఘంటసాల

ఘంటసాల మండలంలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ఆగస్టు నెల జీతం నేటికీ అందకపోవడం పట్ల ఎస్టియూ కష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బొకినాల కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఆగస్టు నెల జీతం ఆగస్టు నెలలోనే బిల్లు చేయుటకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, కానీ బిల్లు చేయుటలో అనేక అవరోధాలు ఏర్పడ్డాయని అన్నారు. ప్రభుత్వం పేరోల్ హెచ్‌ఈఆర్బి సైట్లో క్యాడర్ స్ట్రెంత్ అప్డేట్ చేయకపోవడం వలన నేటికీ ఉపాధ్యాయులు జీతం అందక తీవ్ర మనోవేదన చెందుతున్నారని ఆయన అన్నారు. బ్యాంకుల్లో రుణాలు పొందిన ఉపాధ్యాయులు పెనాల్టీలు పడి వారి యొక్క సిబిల్ క్రెడిట్ స్కోర్ కూడా తగ్గిపోతుందని భవిష్యత్తులో రుణాలు కూడా పొందలేని పరిస్థితిలో ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. నేటికీ జీతం అందకపోవడం వల్ల అప్పులు చేయాల్సి వస్తుందని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు అనేకసార్లు అధికారులను కలిసిన లాభం లేకుండా పోయిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

రైతులకు భూహక్కు పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

జగనన్న భూ రక్ష భూహక్కు సర్వే ద్వారా భూ హక్కు పత్రాలను మండలంలోని వడ్లమన్నాడు గ్రామంలోని రైతులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పెన్నేరు ప్రభాకర రావు మాట్లాడుతూ 1936లో ఉన్న ఎఫ్ఎంబి తదుపరి ఏ విధమైన ప్రభుత్వ రెవెన్యూ శాఖ వారి ద్వారా భూమి యొక్క కొలతల విధానం సర్లేనందున డ్రోన్ సర్వే ద్వారా సర్వే ,చేసి భూ యజమానికి సంబంధించిన హక్కు పత్రాలు ధ్రువీకరణ చేసి భూహక్కు పత్రములు లో భూ యజమానికి తన భూమి యొక్క కొలతలు కూడా భూ హక్కు పత్రం లో ఉండటం తద్వారా రైతులకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. ఈ విధానం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయము ద్వారా రాష్ట్రమంతా ఈ కార్యక్రమం జరగటం రైతులకు చాలా ఉపయోగకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ జ్యోతిలత, ఉపసర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ దిలీప్ కుమార్, గ్రామ పెద్దలు ప్రవీణ్, రెవెన్యూ కార్యదర్శి లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శులు సిహెచ్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.



భూహక్కు పత్రాలు అందజేస్తున్న ప్రభాకరరావు

ప్రిన్సిపాల్ లక్ష్మణరావుకు అవార్డు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఎం లక్ష్మణరావు కు 2023 ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డును ఓపరెంట్ ఫార్మసీ ఫెడరేషన్ వారు ప్రకటించారు. ఈ అవార్డును మంగళగిరిలోని నిర్మల ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన 'ఫార్మనెస్టు 4 ఈ' అంతర్జాతీయ సదస్సులో చైర్మన్ డాక్టర్ టి ఉమాశంకర్ ప్రొఫెసర్ గోపాల్ నటేషన్, ప్రొఫెసర్ ఎస్ కె అబ్దుల్ రెహమాన్, డాక్టర్ విక్రమ్ చౌదరి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాలలో లక్ష్మణరావు 13 సంవత్సరాలుగా ప్రిన్సిపాల్ గా కొనసాగుతూ పరిపాలన వ్యవహారాలలో తనకంటూ ఒక బాట వేసుకొని ఫార్మసీ విద్యార్థుల అభివద్ధికి ఆయన ఎంతగానో కషి చేశారని దానికి ప్రతిఫలంగా ఈ అవార్డు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ వల్లూరు పల్లి నాగేశ్వరరావు, సెక్రెటరీ కరస్పాండెంట్ వల్లూరుపల్లి సత్యనారాయణ, కో సెక్రెటరీ వల్లూరుపల్లి రామకృష్ణ, మరియు అధ్యాపకులు ఆయనకు అభినందనలు తెలిపారు.



60 మందికి అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక లయన్స్ సేవా భవనంలో శుక్రవారం పామర్తి వీర వెంకటపతి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో 60 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు పామర్తి కొండబాబు, లైన్స్ క్లబ్ సభ్యులు సింగంశెట్టి ఆదినారాయణ, పొట్లూరి రవికుమార్, వల్లభనేని వెంకటసుబ్బారావు చౌదరి, పొట్లూరి వెంకట్రావు పాల్గొన్నారు.



ఆక్రమిత భూముల పరిశీలన

ప్రజాశక్తి-ఉయ్యూరు: మండలంలోని గండిగుంట గ్రామశివారు ఆనందపురం దళితవాడ ప్రక్కనే ఉన్న సర్వే నెం. 926లోని జలవనరులశాఖకు చెంది, ఆక్రమణలో ఉన్న భూములను కంకిపాడు సెక్షన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తిరుమలశెట్టి వీరాంజనేయులు ఆనందపురం గ్రామస్తులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. కష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజబాబుకి స్పందనలో స.హ.చట్టం కార్యకర్తలు జంపాన శ్రీనివాసగౌడ్, బేతపూడి జోగేశ్వరరావులు చేసిన ఫిర్యాదు మేరకు ఈ విచారణ జరిగింది. ఆనందపురం దళితవాడ ప్రక్కనే ఉన్న జలవనరులశాఖకు చెందిన భూములను గత అనేక సంవత్సరాలుగా చిన ఓగిరాలకు చెందిన కడియాల వెంకటేశ్వరరావు తదితరులు ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్నారు. హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం నీటిపారుదల శాఖకు చెందిన భూములను తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనే ఉత్తర్వులు మేరకు కష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ పి.రాజబాబుగారికి స్పందనలో స.హ.చట్టం కార్యకర్తలు ఫిర్యాదు చేయటం జరిగింది. జలవనరులశాఖకు చెందిన భూములను పరిశీలించిన ఎ.ఇ.ఇ. టి. వీరాంజనేయులు ఇరిగేషన్ భూముల సర్వే నిమిత్తం ఉయ్యూరు తహశీల్దారును కోరతామని విచారణ సందర్భంగా గ్రామస్తులకు తెలియజేశారు. ఈ విచారణలో స.హ. చట్టం కార్యకర్తలు జంపాన శ్రీనివాసగౌడ్, బేతపూడి జోగేశ్వరరావు, గండిగుంట గ్రామ ఉపసర్పంచ్ కంభం రమేష్ బాబు, మాజీ ఎం.పి.టి.సి. బొల్లెదు రాజశేఖర్, మాజీ వార్డు మెంబరు ముక్కు పాప మరియు జనవనరులశాఖ సిబ్బంది కనగాల సాయి, రాజులపాటి వెంకటసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



భూములను పరిశీలిస్తున్న అధికారులు

సమస్యల పరిష్కారానికి 'జగనన్నకు చెబుదాం' : డిఆర్‌ఒ



అర్జీలు స్వీకరిస్తున్న డిఆర్‌ఒ వెంకటరమణ

ప్రజాశక్తి-కోడూరు

ప్రజా సమస్యలకు మెరుగైన పరిష్కారం చూపి వారిలో సంతప్తి స్థాయి పెంపొందించేందుకు జగనన్నకు చెబుదాం అమలు చేస్తున్నట్లు డిఆర్‌ఓ వెంకటరమణ పేర్కొన్నారు. మండల స్థాయి ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం శుక్రవారం స్థానిక శ్రీ దానా శక్తి ఆర్యవైశ్య భవనంలో డిఆర్వో వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో కలిసి నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జిల్లాలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలు పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి అర్జీదారులతో మాట్లాడి, సెల్ఫీ తీసుకుని, తగిన విచారణ నిర్వహించి, నిబంధనల మేరకు పరిష్కారం చూపడమే లక్ష్యమన్నారు. ప్రజలందరికీ మంచి చేకూర్చడమే లక్ష్యమన్నారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో 55 అర్జీలు అందాయని తెలిపారు. కోడూరు మండలంలో జగనన్నకు చెబుదాం పెండింగ్ కేసులు సత్వరమే పరిష్కరించాలన్నారు. మండలంలో జగనన్నకు చెబుదాంలో రీ ఓపెన్ అసంతప్తి కేసులలో సంబంధిత అధికారులు తీసుకున్న చర్య నివేదిక సమావేశంలో వివరించారు. పెండింగు కేసులు అన్నీ కూడా వెంటనే విచారించి సరైన సమాధానం పంపాలన్నారు. మండల తాసిల్దారు లతీఫ్ పాషా ఎంపీడీవో శ్రీనివాసరావు కార్యక్రమ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో జ్యోతిబసు, కెఆర్‌ఆర్‌సి డిప్యూటీ కలెక్టర్ బి శివ నారాయణరెడ్డి, డిఆర్‌డిఏ పీడీ పిఎస్‌ఆర్ ప్రసాద్, ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ, డిపిఓ నాగేశ్వర నాయక్, డిసిఒ ఫణికుమార్, మార్కెటింగ్ ఏడి నిత్యానందం పాల్గొన్నారు.

31, 64 డివిజన్లలో గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : వైఎస్ జగన్మోహన్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రి దేశానికే ఆదర్శమని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 64వ డివిజన్ 282వ వార్డు సచివాలయ పరిధిలో శుక్రవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, స్థానిక కార్పొరేటర్ యరగొర్ల తిరుపతమ్మతో కలిసి ఆయన పాల్గొన్నారు. కండ్రికలో విస్తృతంగా పర్యటించి.. 328 గడపలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎఎంఒ హెచ్ రామకోటేశ్వరరావు, నాయకులు యరగొర్ల శ్రీరాములు, ఇస్మాయిల్, జిల్లెల్ల శివ, పందిరి వాసు, మేడా రమేష్, విన్నకోట నాగు, మాతా మహేష్, వెంకటేశ్వరమ్మ, విమల, తాండవ కోటి, కిరణ్, కప, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.**విజయవాడ :** సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు చేతుల మీదుగా 31వ డివిజన్ ముత్యాలంపాడులో శుక్రవారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. స్థానిక కార్పొరేటర్ పెనుమత్స శిరీష సత్యంతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెనుమత్స శిరీషా పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని తక్కెళ్ళపాడు ఎంపీయుపి పాఠశాలలో ఈనెల 5వ తారీఖున జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకున్న గణిత ఉపాధ్యాయులు జివిటి రాజశేఖర్‌ను మండల విద్యాశాఖ అధికారి ఎల్ చిట్టిబాబు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, బంధుమిత్రులతో కలిసి ఘనంగా సన్మానించారు.

వినాయక చవితిపై ఆర్‌డిఒ సమీక్ష

ప్రజాశక్తి - నందిగామ : వినాయక చవితి పండగ ఏర్పాట్లపై నిమజ్జనాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని నందిగామ ఆర్‌డిఒ ఎ.రవీంద్రరావు సూచించారు. శుక్రవారం నందిగామ పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో నందిగామ రెవెన్యూ డివిజన్ అధికారి ఎ.రవీంద్రరావు అధ్యక్షతన వినాయక చవితి పండుగపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పండుగ సందర్భంగా ఏర్పాటు చేయు వినాయక చవితి పందిళ్లు, నిమర్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వివిధ రకాల డిపార్ట్మెంట్ వారు తీసుకొనవలసిన తగు జాగ్రత్తల గురించి సమీక్ష చేశారు. ఈ సమావేశంలో ఎసిపి జనార్ధన నాయుడు, నందిగామ డివిజన్ తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ జయరాం, పోలీస్, ఫైర్ డిపార్ట్మెంట్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, మెడికల్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్, ఎన్ఎస్పి, పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని అన్నవరం గ్రామానికి చెందిన బాణావతు భద్రమ్మ ఇటీవల కాలంలో మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకున్నారు. వారికి ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన 65 వేల రూపాయల చెక్కును, రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను అందజేశారు. నందిగామ మండలం మాగల్లు గ్రామానికి చెందిన బొజ్జగాని వెంకటేశ్వరమ్మ ఆడబిడ్డకు జన్మనిచ్చి విజయవాడలో మృతి చెందింది. ఈ విషయాన్ని కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను దృష్టికి తీసుకువెళ్లారు. చిన్నారులకు అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో 3 లక్షల రూపాయల వారి కుటుంబ సభ్యులకు మంజూరు చేయించారు.

స్వర్ణకారులకు గుర్తింపు కార్డులు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని స్వర్ణకారులకు మూడు రకాల గుర్తింపు కార్డులను శుక్రవారం పంపిణీ చేశారు. స్వర్ణకార సంఘం ప్రెసిడెంట్ కర్రీ శేషగిరిరావు ఆధ్వర్యంలో గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట స్వర్ణకార సంఘం సెక్రెటరీ పిన్నెల్లి జ్వాల నరసింహ, కోశాధికారి వడ్డేగర్ సూర్య ప్రకాష్ మరియు ముస్లిం స్వర్ణకార సంఘం ప్రెసిడెంట్ షేక్ బాజీ, వైస్ ప్రెసిడెంట్ షేక్ అఫ్జల్, సెక్రటరీ అబ్దుల్లా, జాయింట్ సెక్రెటరీ భాష స్టేట్ కార్యదర్శి ఖాజావలి, సెక్రటరీ అహ్మద్ పాషా, పాల్గొన్నారు.

మహిళా సాధికారతే జగనన్న లక్ష్యం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మహిళా సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. పట్టణంలోని 14వ సచివాలయం 31వ వార్డు పుట్ట బజార్‌లో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను, తనయులతో కలిసి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.

'సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులను జయప్రదం చేయండి'



కొండపేట గ్రామంలో రైతులతో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - నందిగామ : రైతాంగ ప్రత్యామ్నాయ విధానాల కోసం సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులను జయప్రదం చేయాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పివి.ఆంజనేయులు పిలుపునిచ్చారు. శుక్రవారం నందిగామ నియోజకవర్గం కొండపేట గ్రామంలో పలు పంటలను, మిర్చి నారుమడులు, పత్తి పంటలను రైతు సంఘం నాయకులు పరిశీలించారు. అనంతరం గ్రామంలో జరిగిన సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పివి ఆంజనేయులు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి కూరుకుపోవడంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రత్యామ్నాయ విధానాల కోసం దేశవ్యాప్తంగా అక్టోబర్ మూడో తేదీన మండల కేంద్రాలలో బ్లాక్ డే నిర్వహించాలని, రాష్ట్ర రాజధానులలో నవంబర్ 26, 27, 28 తేదీలలో వేలాదిమంది రైతులతో మూడు రోజులపాటు నిరసన తెలియజేయాలని పిలుపునివ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాలలో కౌలు రైతులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందర్లపాడు మండలం కౌలు రైతు సంఘం అధ్యక్షులు జి ఏడుకొండలు, రైతు సంఘం నాయకులు రాయుడి వెంకటేశ్వరరావు, నాగినేని వెంకట రామారావు, సురేష్, సిఐటియు నాయకులు కటారపు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

'గ్రీన్‌టెక్' తరలించకుంటే పోరాటం



మాట్లాడుతున్న ఎన్‌సిహెచ్.శ్రీనివాస్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: గ్రీన్ టెక్ ఫ్యాక్టరీలో తక్షణమే ఉత్పత్తిని నిలుపుదల చేసి డిసెంబర్‌లోగా ఫ్యాక్టరీని తొలగించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో మరోమారు పోరాటానికి సిద్ధమని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి హెచ్చరించారు. పట్టణంలోని డివిఆర్ నగర్‌లో గల సుందరయ్య భవన్‌లో శుక్రవారం సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్.సిహెచ్.శ్రీనివాస్, నాగమణి మాట్లాడుతూ మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామ సమీపంలోని రామచంద్రుని పేట రోడ్‌లో గల గ్రీన్ టెక్ ఫ్యాక్టరీని తరలించాలని కోరుతూ రెండున్నర సంవత్సరాలుగా చేసిన పోరాట ఫలితంగా ఫ్యాక్టరీని డిసెంబర్ నాటికి తరలిస్తామని ప్రభుత్వం చెప్పింది. అది ఆచరణలో నిజం చేస్తూ ఉత్పత్తిని వెంటనే నిలుపుదల చేసి డిసెంబర్ నాటికి పూర్తిగా తీసివేయాలన్నారు. ఈ ఫ్యాక్టరీ వలన జనావాసాలతో పాటు పశు సంపద ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ ఫ్యాక్టరీ వల్ల గతంలో ఫ్యాక్టరీ సమీపంలోని పాఠశాలలో ఐదుగురు విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం విదితమేనని, జీవాలు సైతం ఈ ఫ్యాక్టరీ సమీపంలో నీటిని తాగి అస్వస్థతకు గురయ్యాయని ఈ ఫ్యాక్టరీ వల్ల రామచంద్రునిపేట, అనుమంచిపల్లి, షేర్ మహమ్మద్ పేట గ్రామ ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని కాబట్టి తక్షణమే ఫ్యాక్టరీలోని ఉత్పత్తిని నిలుపుదల చేసి డిసెంబర్ నాటికి ఈ ఫ్యాక్టరీని తరలించాలని లేకపోతే మరో మారు ప్రజల ఆగ్రహానికి గురవ్వాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోటా కష్ణ, షేక్ గౌస్ మియా, కాకనబోయిన లింగారావు, జె వెంకటరావు, కోట రవికుమార్, దంతాల రాజేశ్వరి, దంతాల నరేంద్ర, కోటేశ్వరి, ఎస్ రామనాథం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహార అమృత మాసోత్సవం

ప్రజాశక్తి - గంపలగూడెం: స్థానిక ప్రత్యేక పాఠశాల ఆవరణలో గల ఐసిడిఎస్ కేంద్రంలో పౌష్టికాహార అమృత మసోత్సవం జరిగినట్లు సూపర్వైజర్ ముని లక్ష్మీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలామతంతో పాటు తల్లిపాల ప్రాధాన్యతను వివరించారు. కిశోర బాలికలకు రక్తహీనత తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తల విషయమై వైద్య సిబ్బంది తెలిపారు.
వత్సవాయి : వ్యాధి నిరోధక శక్తి పెంపొందించేందుకు పౌష్టికాహారం అవసరమని గ్రామ సర్పంచి మాడుగుల లాజరు అన్నారు. మండలంలోని పోలంపల్లి గ్రామంలో పౌష్టికాహార మాస ఉత్సవాలు నిర్వహించారు. డబ్బాకుపల్లి, పెంట్యాల వారి గూడెం, పోలంపల్లి గ్రామాల అంగన్వాడి సెంటర్లో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి కటాక్షం, ఎఎన్ఎం రజిని, ఎంఎల్ హెచ్ పి శివరాధ, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ మంగేష్ కుమార్ ,పులిచింతల ప్రాజెక్టు ఎస్ ఈ దేశీయ నాయక్, విజయ పాల డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, శుక్రవారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి ఆలయ చైర్మన్ చెన్నకేశవరావు ఇన్స్పెక్టర్ జె ఎస్ వి ప్రసాద్ ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదములు అందజేశారు. ముందుగా శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని చంద్రబాబు నాయుడుకు త్వరగా బెయిల్ మంజూరు కావాలని వారు వేడుకున్నారు. అనంతరం . అక్రమ అరెస్టుకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



డివిజన్ పర్యటనకు వచ్చిన ఎంఎల్ఎ వెలంపల్లికి నేతాజీ స్కూల్ రోడ్డు నిర్మించాలని వివరిస్తున్న స్కూల్ అధినేత తిరుపతి రెడ్డి

నేతాజీ స్కూల్ రోడ్డు నిర్మించాలని ఎంఎల్ఎకు తిరుపతి రెడ్డి విజ్ఞప్తి

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక 42వ డివిజన్‌లో గల పలు ప్రజా సమస్యలు పరిష్కారానికై శుక్రవారం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు అధికారులు నాయకులతో కలిసి విస్తతంగా పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే వెలంపల్లిని నేతాజీ స్కూల్ రోడ్డు చాలాకాలంగా మట్టి రోడ్డుగా ఉండటంతో వర్షం పడి బురదమయంగా మారటంతో పాఠశాలకు వచ్చే పిల్లలు పడిపోతున్నారని, వెంటనే రోడ్డు నిర్మించేవిధంగా చూడాలని పాఠశాల నిర్వాహకులు తిరుపతిరెడ్డి కోరారు. ఆలాగే దోమల బాధ ఎక్కువైందని, డ్రైన్లు పూడిక తీయించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన వెలంపల్లి మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులతో కలిసి విస్తతంగా పర్యటించినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో రోడ్లు అన్ని నూతనంగా నిర్మించామని, పార్కులన్నీ సుందరీంచామని రోడ్లు అభివద్ధి చేయాల్సివుందని, వాటిని త్వరితగతిన చేస్తామని హామీ ఇచ్చారు. డ్రైన్‌లు అన్ని అభివద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, 42వ డివిజన్ కార్పొరేటర్ పడిగపాటి చైతన్య రెడ్డి, పడిగపాటి సుబ్బారెడ్డి, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తనుబుద్ధి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

కోర్టు వాయిదాకు వచ్చిన మంత్రి జోగి

ప్రజాశక్తి - నందిగామ : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన పార్టీలను చిత్తుగా ఓడిస్తామని రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. నందిగామ పట్టణంలో కోర్టు వాయిదాకు మంత్రి జోగి రమేష్ హాజరయ్యారు. దివాకర్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి మృత దేహాలకు నందిగామ ప్రభుత్వాసుపత్రి వద్ద పోస్టుమార్టం నిర్వహించగా బాధితులను పరామర్శించడానికి వచ్చిన అప్పటి ప్రతిపక్ష నేత వైయస్ జగన్ మోహన్ రెడ్డిపై, ఆనాడు వైసీపీ నేతలు చేసిన ధర్నా, నిరసన కార్యక్రమాలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ కేసు విచారణలో భాగంగా నంది గామ ప్రిన్సిపల్ జూనియర్ 16వ సివిల్ కోర్టు కు వచ్చిన మంత్రి జోగి రమేష్, నందిగామ వైసిపి నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్ర మంలో నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగ న్మోహన్‌రావు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండి మల్లికార్జున రావుప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి జోగి రమేష్‌కు సన్మానం

నందిగామ పట్టణంలోని కోర్టు రోడ్డు అడ్వకేట్స్ అద్దంకి మణిబాబు, షేక్ సైదా ఆఫీస్ ఆఫీసుకు మంత్రి జోగి రమేష్, ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ న్యాయవాదుల ఆహ్వానం మేరకు సందర్శించారు. ఈ సందర్భంగా జోగి రమేష్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండి మల్లికార్జున రావు, వైసిపి రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

వాలంటీర్లకు సన్మానం

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వాలంటీర్స్ చేస్తున్న సేవలు అద్భుతం అని రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను, విమలాభాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమలభాను అన్నారు. వత్సవాయి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల వ్యాప్తంగా ప్రభుత్వానికి ప్రజలకు సేవలందిస్తున్న 309 మంది వాలంటీర్స్‌ను విమలభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి బహుమతులందజేశారు.

వ్యక్తిగత పత్రాల పరిశీలన

ప్రజాశక్తి - గంపలగూడెం : స్వామిత్వ సర్వేలో భాగంగా శుక్రవారం స్థానిక సచివాలయంలో ఇంజినీరింగ్ సిబ్బంది వ్యక్తిగత పత్రాల పరిశీలన చేశారు. ఇప్పటికే వారి వారి స్థిరాస్తులకు సంబంధించి డ్రోన్ ద్వారా చాయ చిత్రాలను కంప్యూటర్లో పొందుపరిచారు. అయినప్పటికీ చిన్న చిన్న సమస్యలు తలెత్తితే వాటిని సవరిస్తూ, ప్రత్యేక యాపిల్ పొందుపరుస్తారు. దీని ద్వారా శాశ్వతంగా వ్యక్తిగత ఆస్తుల వివరాల్లో ఎటువంటి లోపాలు దొరలబోవంటూ అధికారులు తెలుపుతున్నారు.

పేదలకు వస్త్రాలు అందజేత

ప్రజాశక్తి మైలవరం : లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో లయన్ జూలూరు సుబ్బారావు పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో పేదలకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ లయ నిజం అంటే సేవ అని, ఆ సేవలకు మారు పేరుగా మైలవరం లైన్స్ క్లబ్ నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, సెక్రటరీ గుప్త హరీష్ కుమార్, ట్రెజరర్ టి.దినేష్ బాబు, గ్యాట్ ఏరియా లీడర్ సిహెచ్.బాలగోపాల్ రెడ్డి, లైన్ మెంబర్షిప్ చైర్‌పర్సన్ టి.వెంకటేశ్వరరావు (,మాస్టారు) లైన్ మెంబర్లు పాల్గొన్నారు.

ఇందిరాకాలనీలో అభివృద్ధి పనులు చేపట్టాలి : సిపిఎం



ఇందిరా నగర్ కాలనీలో పర్యటిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ పట్నంలోని ఇందిరా నగర్ కాలనీలో అభివృద్ధి పనులు కుంటుపడిన పరిస్థితి ఉందని, వెంటనే కాలనీని అభివద్ధి చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం గుడివాడ ఇందిరానగర్ కాలనీలో సిపిఎం పార్టీ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ ఈ కాలనీ ఇచ్చి సుమారు సంవత్సరాలు పైన అయిందని, ఈ మధ్యకాలంలో గత సంవత్సరంలో గడపగడపకూ వైఎస్‌ఆర్సిపి అని తిరిగిన సందర్భంలో అక్కడ ప్రజలకి డ్రైనేజీ రోడ్లు వాగ్దానం చేశారన్నారు. కానీ డ్రైనేజీ మాత్రం మూడు బజారులకే నిర్మించారన్నారు. పాతిక సంవత్సరాల క్రితం ఇచ్చిన ఇళ్ల స్థలాలకు కూడా రోడ్లు కూడా అభివద్ధి చేయలేని పరిస్థితిలో ఇవ్వాళ గుడివాడ మున్సిపాలిటీ ఉందన్నారు. మంత్రి ఇచ్చిన వాగ్దానం కూడా నిలబెట్టుకోకుండా ఇంతవరకు ఆ రోడ్లు నిర్మాణం చేయలేదని వాళ్లు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణం ఆ రోడ్డు నిర్మాణం చేయాలన్నారు. తాము పర్యటించే వార్డులో చూస్తే డ్రైన్‌లో నీళ్లు బయటకు కదలక ఇళ్లల్లో వాడుకున్న నీళ్లే డ్రైన్లోకి వస్తున్న డ్రైన్లో నీళ్లు రోడ్లమీదకి వచ్చి ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి ఉందన్నారు. తక్షణమే రోడ్లకి నిధులు కేటాయించి రోడ్లు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని తదితరులు పాల్గొన్నారు.

గన్నవరం సబ్‌డివిజన్‌లో సెక్షన్ 30 అమలు : డిఎస్‌పి

ప్రజాశక్తి-గన్నవరం : శాంతి భద్రతల పరిరక్షణ దష్ట్యా గన్నవరం సబ్ డివిజన్ పరిధిలోని పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు, గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, మండలాల పరిధిలో సెక్షన్ 30 పోలీసు యాక్ట్ ఈ నెల 30 వరకు అమలులో వుందని డీఎస్పీ జయసూర్య తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కావున బహిరంగ సభలు నిర్వహించిన, ర్యాలీలు, ధర్నాలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని చెప్పారు.. ఒకవేళ ఎవరైనా సభలు సమావేశాలు నిర్వహించుకోవాలంటే గన్నవరం డి.ఎస్.పి వద్ద నుండి అనుమతి తీసుకోవలెనని తెలిపారు. పోలీసువారి ఆదేశాలు అనుసరిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు అందరూ భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నామన్నారు. ఎటువంటి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించిన యెడల వారిపై పోలీస్ యాక్ట్ ప్రకారం చర్య తీసుకుంటామని హెచ్చరించారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఘంటసాల కష్ణమోహన్ సతీమణి దివంగత ఘంటసాల రామ శ్యామ సుందరి జయంతి పురస్కరించుకొని చల్లపల్లి నిమ్మల తోటలోని సీయోను వద్ధాశ్రమంలో శుక్రవారం మధ్యాహ్నం వద్ధులకు ఘంటసాల కష్ణమోహన్ ఆర్థిక సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. ఘంటసాల రామ శ్యామసుందరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కష్ణమోహన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి తహసీల్దార్ గోపాలకష్ణ విచ్చేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఏఎస్ఓ ఆఖిలా పర్వీన్, వీఆర్వోలు ఆంజనేయులు, దుర్గాప్రసాద్, కంప్యూటర్ ఆపరేటర్ రవి, ఆశ్రమ నిర్వాహకులు శీలం భాస్కరరావు-సునీత పాల్గొన్నారు.

జనసేనను విమర్శించే అర్హత ఎంఎల్ఎకు లేదు

ప్రజాశక్తి-అవనిగడ్డ : జనసేనపై విమర్శలు చేసే అర్హత ఆనగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు లేదని ఆ పార్టీ మండల అధ్యక్షులు గుడివాడ శేషుబాబు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయం వద్ద శేషుబాబు విలేకరులతో మాట్లాడుతూ టిడిపి జనసేన పొత్తు గురించి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. జగన్ ఆడించినట్లు ఆడిన ముద్రగడకు పవన్ మద్దతు ఇవ్వలేదని చెప్పటం హాస్యాస్పదన్నారు. చంద్రబాబు కాపులకు ఇచ్చిన రిజర్వేషన్లను అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ ఎత్తేస్తే ముద్రగడ పద్మనాభం, రమేష్ బాబు ఎందుకు నోరు మెతపలేదని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో అవినీతి లేదని ఎమ్మెల్యే చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇసుక బుసకా మట్టి అన్ని దోచుకుంటున్న ఎమ్మెల్యేలకు పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేసే అర్హత ఎవరికీ లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో తమ అధినేత ఆదేశాలు శిరోధార్యంగా ముందుకు పోతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, పార్టీ నాయకులు తుంగల నరేష్, గుగ్గిలం అనిల్, పప్పు శెట్టి శ్రీను, రేపల్లె రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకులు

విద్యుత్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : బాపులపాడు మండల వ్యాప్తంగా ఆక్వా చెరువులు, గృహ, వాణిజ్య సముదాయాలపై విద్యుత్శాఖ శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ ఈఈ కె.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యుత్శాఖ అధికారులు 44 బృందాలుగా ఏర్పడి 2636 గహసముదాయాలు, 253 వాణిజ్య సముదాయాలపై దాడులు చేసి తనిఖీలు నిర్వహించారు. వాటిలో 217 సర్వీస్లకు అదనపులోడు వాడుతున్నందున రూ. 551,376 జరిమానా విధించామని ఎఇ శ్రీనివాసరావు తెలిపారు. విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరమని,విద్యుత్ చౌర్యం' చేసేవారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ విజిలెన్స్ తనిఖీలలో గుడివాడ ఈఈ టి.రామకష్ణ, హనుమాన్ జంక్షన్ డిఈఈ బొజ్జగాని శ్రీనివాసరావు, హనుమాన్ జంక్షన్ ఏఈఈ ఎ.శ్రీనివాసరావులతో పాటు గుడివాడ డివిజన్ పరిధిలోని ఏఈలు,జెఈ,లైన్‌ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

కరాటేలో కెకెఆర్ గౌతమ్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-గుడివాడ : ఇటివల కేరళలో జరిగిన 2వ జాతీయస్థాయి కేరళ కరాటే చాంపియన్ షిప్‌లో గుడివాడ డాక్టర్ కె.కె ఆర్ గౌతమ్ హైస్కూలు విద్యార్థి జి.జశ్వంత్ కుమితే విభాగంలో తృతీయ స్థానం సాధించినట్లు శుక్రవారం గౌతమ్ హైస్కూలు ప్రిన్సిపల్స్ సత్యరామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, జబ్రీనాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థి జశ్వంత్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచ్ ఎస్.వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు అనూహ్య స్పందన

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఎస్‌డిసి) ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా నైపుణ్య అభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎస్వీఎల్ క్రాంతి కళాశాలల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు అనూహ్యస్పందన లభించింది. మొత్తం జాతీయ స్థాయిలో ఉన్న 13 కంపెనీలు ఈ జాబ్ మేళాలో భాగస్వాములు అయ్యాయి. ఈ జాబ్ మేళాలో 218 మంది అభ్యర్థులు హాజరుకా గా 76 మంది ఇందులో ఎంపికయ్యారని, మరో 34 మంది తదుపరి ఇంటర్వ్యూలో ఎంపిక చేయనున్నట్లు జిల్లా నైపుణ్య అభివద్ధి సంస్థ అధ్యక్షులు ఎస్ శ్రీనివాసరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఉపాధి కార్యాలయ అధికారి డి విక్టర్ బాబు నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న కషిని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకుల కు ఉద్యోగాలు కల్పించేందుకు అనేక కంపెనీల ప్రతినిధులు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఉమామహేశ్వరరావు కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నైపుణ్య అభివద్ధి శిక్షణా సంస్థ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ యువతను సన్మార్గంలో పెట్టేందుకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇలాంటి జాబ్ మేళా కార్యక్రమాలు మున్ముందు అనేకం నిర్వహించ నున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ఎస్ డిసి జిల్లా నైపుణ్యాపు అదనపు అధికారి కార్యనిర్వాహకులు దామా వెంకట సందీప్, జిల్లా నియామక కార్య నిర్వాహకులు తుర్లపాటి మధు, హెచ్ఐ ఎంఆర్ ఎంఐఎస్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ కావ్య, ఈ ఎస్ సి కోఆర్డినేటర్ ప్రశాంత్, అవనిగడ్డ స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ పద్మజ పాల్గొన్నారు



చవితిపందిళ్ల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి : సిఐ

ప్రజాశక్తి-ఘంటసాల : వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసుకునే వినాయక పందిళ్ళు, మండపాలకు ఉత్సవ నిర్వాహకులు పోలీస్ స్టేషన్లో ముందస్తు పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని చల్లపల్లి సీఐ బీబీ రవి కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ పి.జాషువా ఉత్తర్వుల మేరకు అవనిగడ్డ డిఎస్పీ మురళీధర్ పర్యవేక్షణలో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణ పై మండల ప్రజలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. వినాయక విగ్రహ ప్రతిష్ఠ పందిళ్ళు /మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి మైక్ యజమానితో కలిపి 12 మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్లో తెలిపి, వారి గుర్తింపు కార్డు నకలు కాపీలు పోలీస్ వారికి చూపించి అనుమతి పొందాలన్నారు. ప్రైవేట్ లేదా పంచాయతీకి సంబంధించిన స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచిన వారు ముందుగా సదరు ప్రవేటు స్థలమైతే స్థల యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే పంచాయతీ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి వారితో పాటు చుట్టుపక్కల నివసించే వారి సమ్మతి కుడా అవసరమన్నారు. ఫైర్, విద్యుత్ శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి వారు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా వినాయక చవితి పందిళ్ళు/మండపాలు వద్ద ఇసుక మరియు నీళ్ళను ఏర్పాటు చేసుకుని తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పందిళ్ళు, మండ పాలు వద్ద ప్రజలకు ఇబ్బంది లేకుండా స్పీకర్లను ఉపయోగించాలని, ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉపయోగించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అర్జీదారుడు, కార్యనిర్వాహకులే బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎస్సై కుడిపూడి శ్రీనివాసు, పోలీసు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర ఎనలేనిది



ఉయ్యూరులో...

ప్రజాశక్తి-ఉయ్యూరు : దేశ అభివద్ధిలో ఇంజినీర్ల పాత్ర ఎనలేనిదని లయన్స క్లబ్ క్యాబినేట్ ట్రెజరర్ నూకల సాంబశివరావు కొనియాడారు. జాతీయ ఇంజనీర్ల దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం లయన్స్ క్లబ్, ఎంకె అసోసియేట్స్ సంయుక్త ఆధ్వర్యంలో పలువురు ఇంజనీర్లను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మనిషి మేధస్సుకు శాస్త్రీయతతో డైతే భూమిపై మహాద్భుతాలు సృష్టించవచ్చని మోక్షగుండం విశ్వేశ్వరయ్య నిరూపించారని గుర్తుచేశారు. క్లబ్ అధ్యక్షుడు ఎండి ఇస్మాయల్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ సత్యనారాయణ, టెలికాం విశ్రాంత ఏఈ కష్ణప్రసాద్, కేసీపీ ఇంజనీర్లు ఉమామహేశ్వరరావు, శాస్త్రి, ప్రభుప్రసాద్, అనిల్కుమార్లను ఘనంగా సత్కరించారు. క్లబ్ కార్యదర్శి నల్లా శ్రీనివాస్, ట్రెజరర్ వూరకిషోర్, దినవహిప్రసాద్ త దితరులు విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** ఇంజనీర్స్ డే సందర్భంగా స్థానిక లయన్స్ ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీర్స్ డే ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైస్ గవర్నర్ 1 గద్దె శేషగిరి పాల్గొన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్ కళాశాల యాజమాన్య సలహాదారు డాక్టర్ పొట్లూరి రవీంద్ర బాబు పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ఎన్ రాజశేఖర్, వైస్ ప్రిన్సిపల్స్ పి కోదండ రామారావు, ఎం ఆర్ సి హెచ్ శాస్త్రి, ఈ ఏడాది డాక్టరేట్ పొందిన పలువురు ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా లయన్స్ మాజీ గవర్నర్ వై.పి.సి ప్రసాద్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరావు, కార్యదర్శి చాలాసాని శ్రీధర్, కోశాధికారి మెరుగు పెరుమాళ్ళు, డిసి గుత్తికొండ సుభాష్ చంద్రబోస్, ఇంజనీరింగ్ కళాశాల కో సెక్రెటరీ వల్లూరుపల్లి రామకష్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** మోక్షగుండం విశ్వేశ్వరయ్య కాలువల నిర్మాణంలో ప్రాజెక్టు కట్టడంలో ప్రముఖ పాత్ర వహించారని భారతదేశానికి అన్నపూర్ణ లాంటి వ్యవసాయానికి మెట్లు వేశారని బ్రాంచ్ వీరంకి ఏఈ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పమిడిముక్కల మండలంలోని ఇరిగేషన్ బంగ్లాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన వాళ్ల అర్పించారు. కుమార్, రామకృష్ణ, నీటిపారుదల సిబ్బంది పాల్గొన్నారు. **కృష్ణాప్రతినిధి :** మచిలీపట్నం లైసెన్సుడ్ టెక్నికల్ పర్సన్స్ అండ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక జడ్పీ సెంటర్ సమీపంలోని స్విమింగ్ పూల్ వద్ద ప్రముఖ ఇంజనీర్, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య, విశ్వదాత అవార్డు గ్రహీత చలమలశెట్టి నరసింహారావుల విగ్రహాలను నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, వైసీపీ యూత్ వింగ్ జోనల్ ఇంచార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి పాల్గొన్నారు.

'డయల్ యువర్ సిపి'లో 14 ఫిర్యాదులు

ప్రజాశక్తి-విజయవాడ

సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించడానికి ఆయా పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌ఒలు చర్యలు తీసుకోవాలని నగర పోలీసు కమిషనర్ కాంతిరాణాటాటా ఆదేశించారు. డయల్ యువర్ పోలీసు కమిషనర్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఆయా ప్రాంతాల నుంచి ఫోన్ ద్వారా సి.పి ప్రజాసమస్యలను స్వీకరించారు. ఈ సందర్భంగా సి.పి మాట్లాడుతూ...పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కేటాయించిన 0866-2490613 అనే నెంబర్ కు ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ కమీషనర్‌కు తెలిపారన్నారు. ట్రాఫిక్ సమస్యల గురించి, అసాంఘిక శక్తుల గురించి, కుటుంబ కలహాలుగురించి, ఆర్థికనేరాలు గురించి, స్థలం తగాదాల గురించి మొదలుగునవి మొత్తం 14 కాల్స్ చేయగా పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ యస్.హెచ్.ఓ.లతో, ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించే దిశగా ఆదేశాలు జారి చేశామన్నారు.డయల్ యువర్ పోలీస్ కమిషనర్ కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలకు సత్వర పరిష్కారం చేయడానికి పోలీసుల పట్ల విశ్వాసాన్ని కల్పించుటకు ఈ కార్యక్రమం దోహద పడుతుందని తెలిపారు.



ఫోన్ ద్వారా సమస్యలు తెలుసుకుంటున్న సిపి కాంతిరాణా టాటా

మొదటి పేజీ తరువాయి

ప్రజలకు చేరువగా వైద్యం

అక్షరాలతో లిఖించదగ్గ అంశమని కృష్ణాజిల్లా కలెక్టర్ పి రాజా బాబు ముఖ్యమంత్రికి వివరించారు. విజయనగరం నుండి సిఎం నిర్వహించిన కాన్ఫరెన్స్లో కలెక్టర్ రాజబాబు సిఎంతో సంభాషించారు. నూతనంగా కష్ణాజిల్లా ఆవిర్భావం తర్వాత ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుతో జిల్లా ఆర్థికాభివృద్ధి, ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాల్లో చురుకైన కదలిక మొదలైందని విశ్లేషించారు. ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుతో 40 కిలోమీటర్ల మేర చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలకు ఆధునిక వైద్య సదుపాయం ఏర్పడినట్లు తెలిపారు. ఈ వైద్య కళాశాలను నిర్ణీత సమయంలో ఎంతో పటిష్టంగా ఆధునిక వసతులతో నిర్మించినట్లు చెప్పారు. వసతి గృహాలు, వివిధ ప్రయోగ శాలలు, తరగతి గదులను ఎంతో సుందరంగా తీర్చిదిద్దినట్లు చెప్పారు. ఇటువంటి చక్కని వైద్య కళాశాలలో తమకు సీటు లభించడం పట్ల మెడికల్ విద్యార్థినీ విద్యార్థులు ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అగ్రిమిషన్ వైస్ చైర్మన్ ఎంవి నాగిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పల హారిక, అవినిగడ్డ, పామర్రు ఎంఎల్ఏలు సింహాద్రి రమేష్, కైలే అనిల్ కుమార్, నగర పాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, పూర్వపు మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, పూర్వపు డిప్యూటీ మేయర్లు లంకా సూరిబాబు, తంటిపూడి కవిత నోబుల్, కార్పొరేటర్ గూడవల్లి నాగరాజు, మచిలీపట్నం మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్ దాదా, వైసిపి యూత్ జోనల్ ఇన్చార్జి పేర్ని కష్ణమూర్తి (కిట్టు), వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్ కుమారి, వైస్ ప్రిన్సిపల్ (అడ్మిన్) డాక్టర్ ఆశాలత, వైస్ ప్రిన్సిపాల్ (అకాడమిక్) డాక్టర్ స్వర్ణలత, డిఆర్ఓ వెంకటరమణ, డిఎంహెచ్ఓ డాక్టర్ గీతాబాయి, ఫార్మకాలజీ అసోసియేటెడ్ ప్రొఫెసర్, బాయ్స్ హాస్టల్ వార్డెన్ డాక్టర్ నవీన్, మచిలీపట్నం తహశీల్దారు శ్రీవిద్య, మేఘా ఇంజనీరింగ్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మచిలీపట్నం ప్రభుత్వ వైద్య కళాశాలలో తొలి ఏడాది మొదటి దశ అడ్మిషన్లు పూర్తయ్యేనాటికి 150 మందికిగాను 112 మంది విద్యార్థినీ, విద్యార్థులు చేరారు.

కొండరాళ్లు తొలగింపు ప్రారంభం

కాశేశ్వరరావు మార్కెట్ మీదుగా వెళ్లాలని తెలిపారు. నగరంలో నుండి భవానీపురం, హైదరాబాద్‌వైపు వెళ్లే వారు కూడా ఇదే విధంగా వైపు రాకపోకలు సాగించాలని పేర్కొన్నారు. 16వ తేదీ నుండి నాలుగైదు రోజులపాటు ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొండరాళ్ల తొలగింపు పనులు జరుగుతాయని తెలిపారు. వాహనదారులు సహకరించాలని కోరారు. ఇప్పటికే రాకపోకలు సాగకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు శ్రీకారం: ఎంఎల్ఎ విష్ణు, జెసి సంపత్

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్ధన్ అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నగరంలోని అజిత్ సింగ్‌నగర్ డా. వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శుక్రవారం ఎంఎల్ఏ విష్ణుతోపాటు జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్, డిప్యూటీ మేయర్ అవుతు శ్రీ శైలజారెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలకు జగనన్న ఆరోగ్య సురక్ష వరం కానుందన్నారు. ఇంటింటికి వైద్య సేవలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు, ఆశ కార్యకర్తలు ముందుగా వెళ్లి ఈ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని నాలుగు దశలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. జెసి సంపత్‌కుమార్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షలో గ్రామీణ ప్రాంతంలో ఎఎన్‌యం, సిహెచ్‌వో, ఆశా, వాలంటీర్లు, ముగ్గురితో బృందాలుగా ఏర్పాడి ఇంటింటి సర్వే నిర్వహిస్తారన్నారు. వివరాలను ఆరోగ్య సురక్ష యాప్‌లో నమోదు చేస్తారని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్ష, డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా వైద్యం పొందడంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డియంఅండ్‌హెచ్‌వో డా.ఎం.సుహాసిని, ఎఎన్‌యం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంజినీరింగ్ విద్యార్థులను బయటకు పంపిన పోలీసులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసన తెలియచేస్తారేమోననే ఉద్దేశంతో ముందస్తుగా పోలీసులు కృష్ణాజిల్లా పెనమలూరు మండలంలోని పివిపి సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల, వివి సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను తరగతులు జరకుండా పోలీసులు బయటకు పంపారు. తరగతులను వాయిదా వేసి కళాశాలలకు సెలవు ఇవ్వాలని ఆయా కళాశాలల యాజమాన్యంపై ఒత్తిడి తీసుకువచ్చారు. దీంతో కళాశాలకు సెలవు ప్రకటించారు. ఆ కళాశాలల విద్యార్థులు వాట్సాప్‌లో చంద్రబాబుకు మద్దతుగా నిలవాలని సమాచారం ఇచ్చుకున్నారు. మద్దతు ఇచ్చే క్రమంలో పలు కార్యక్రమాలను నిర్వహించాలని కూడా ఫోన్ల ద్వారా సమాచారం పంపుకున్నారు. ఈ విషయం పోలీసులకు తెలిసింది. దీంతో పోలీసులు ఆ కళాశాలల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. విద్యార్థులను లోపలికి వెళ్లనీయకుండా చేశారు. లోపల ఉన్న విద్యార్థులను బయటకు పంపారు. కళాశాల పరిసర ప్రాంతాల్లో ఉండకుండా ఇళ్లకు వెళ్లాలని ఆదేశించారు. సాయంత్రం వరకు కళాశాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



విత్తనాలతో కూడిన మట్టి వినాయకుడిని పూజిద్దాం

వీఎంసి అదనపు కమిషనర్ సత్యవతి



ప్రజాశక్తి-విజయవాడ : విత్తనాలతో కూడిన మట్టి వినాయకుని పూజించడమే కాకుండా వినాయకుని పందిళ్లలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి, పర్యావరణ అనుకూలమైన వస్తువులనే వాడాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్సు) కె సత్యవతి అన్నారు. స్థానిక పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో వినాయకుని పందిళ్ళు పెట్టుకోవడానికి దరఖాస్తు చేయడానికి వచ్చిన వారికి ప్లాస్టిక్ వాడకం ప్రమాదం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఎసి(ఎఫ్), ఎ.సి.ఎఫ్ఎఎంఒహెచ్ డాక్టర్ బాబూశ్రీనివాస్, ఎస్ఎఫ్ఒ రాజు, స్పెషల్ బదం ప్లకార్డ్స్ పంచి అవగాన కల్పించారు. నగర పౌరులు ఇంటి వద్దనే హోమ్ కంపోస్టింగ్ విధానంతో మొక్కలకు ఎరువుగా కూడా తయారు చేసుకోవచ్చునని అన్నారు. ఎక్కువ మొత్తంలో పుష్పాలు, ఆకులు, పండ్లను అందించడంలో, మరింత సమాచారం కొరకు గ్రీన్‌వేస్ట్ రీసైక్లర్స్ వారి ఫోన్ నెంబర్ 919676152910 ను సంప్రదిస్తే వారు ఇంటి వద్దనే పూల వ్యర్థాలను సేకరిస్తారని, అందుకు నగర వాసులు సహకరించాలని కోరారు.

ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం... సబ్ కలెక్టర్ అదితి సింగ్

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నగరంలోని క్రీస్తురాజుపురం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద సబ్ కలెక్టర్ అదితి సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొనేందుకు గ్రామీణ ప్రాంతాల్లో ఎఎన్ఎం, సిహెచ్ఓ, ఆశా, వాలంటీర్లు ముగ్గురు చొప్పున బందాలుగా ఏర్పడి ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహిస్తారన్నారు. ప్రతీఒక్కరూ తప్పనిసరిగా ఈ సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తారు. ఏ రకమైన సేవలకు ఏ ఆసుపత్రికి వెళ్లాల్సింది, గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను, పజల ఆరోగ్య అవసరాలను గుర్తించి, వారికి కావాల్సిన సేవలను అందించి, ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ కో-ఆర్డినేటర్ జె.సుమన్ సచివాలయ సిబ్బంది, ఆరోగ్యశ్రీ, ఆశా కార్యకర్తలు ఉన్నారు.



క్షయవ్యాధిపై అవగాహన శిబిరాలు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఆటోనగర్ డిస్పోజబుల్ రోడ్డులో నిరహించిన క్షయ వ్యాధి అవగాహనా శిబిరాన్ని డాక్టర్ వై. విజయ కష్ణ, కన్సల్టెంట్, డబ్ల్యు.హెచ్.ఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధిని నిర్మూలించడానికి ప్రతిఒక్కరూ సహాయపడాలని, క్షయ వ్యాధి లక్షణాలలో 15రోజులపై నుండి దగ్గు, కళ్ళె/కఫం పడటం, ఆకలి లేక పోవడం, బరువు తగ్గడం, రోజు సాయంత్రం జ్వరం రావడం ఇలా ఏదైనా ఒక్క లక్షణం ఉన్న అశ్రద్ధ చేయకుండా దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని అన్నారు. వాసవ్య మహిళా మండలి ప్రాజెక్ట్ మేనేజర్ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ క్షయవ్యాధిపై అవగాహనకు 15 రోజుల పాటు అవగాహనా శిబిరాలను ఏర్పాటు చేశామని, క్షయ వ్యాధి లక్షణాలున్న వారికి ఉచితంగా పరీక్షలు చేయడం, నిర్ధారణ అయిన వారికి చికిత్సను అందివ్వడం ఈ శిబిరాల ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో కె.ఉమామహేశ్వరరావు యస్.టి.యస్, వాసవ్య సిబ్బంది సత్యప్రసాద్, మణికంఠ, మహాలక్ష్మి, వీరాంజనేయులు, రాజామోహన్, శాంబశివరావు, శంకర్, రెహామాన్ పాల్గొన్నారు.

పిఎంఇజిపి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం సుధాకర్

ప్రజాశక్తి - విజయవాడ

జిల్లాలోని నిరుద్యోగ యువత, యువ పారిశ్రామికవేత్తలు ప్రధానమంత్రి ఉపాధి కల్పన (పియంఇజిపి) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. పిఎంఇజిపి అనేది క్రెడిట్-లింక్డ్ సబ్సిడీ ప్రోగ్రామ్ అని, సూక్ష్మ సంస్థల స్థాపన ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం దీని ప్రాథమిక లక్ష్యమని అన్నారు. ఈపథకం ద్వారా కొత్త యూనిట్లు స్థాపించేందుకు వ్యవస్థాపకుడు గరిష్టంగా 35 శాతం వరకు సబ్సిడీని పొందవచ్చని పేర్కొన్నారు. ఈ పథకంలో భాగంగా జనరల్ కేటగిరీ లబ్దిదారులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రాజెక్ట్ వ్యయంలో 25 శాతం, పట్టణ ప్రాంతాల్లో 15 శాతం మార్జిన్ మనీ (ఎంఎం) సబ్సిడీని పొందవచ్చని పేర్కొన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలు, ఒబిసిలు, మైనారిటీలు, మహిళలు మొదలైన ప్రత్యేక వర్గాలకు చెందిన లబ్దిదారులకు, గ్రామీణ ప్రాంతాల్లో 35 శాతం, పట్టణ ప్రాంతాల్లో 25 శాతం వరకు మార్జిన్ మనీ సబ్సిడీ పొందవచ్చని పేర్కొన్నారు. అంతేకాకుండా, సాధారణ కేటగిరీలకు చెందిన లబ్దిదారులు ప్రాజెక్ట్ వ్యయంలో 10శాతం, ప్రత్యేక కేటగిరీలకు చెందిన లబ్దిదారులు ప్రాజెక్ట్ వ్యయంలో 5శాతం సహకారం ఉంటుందని తెలిపారు. ప్రాజెక్టు గరిష్ట వ్యయం రూ.50 లక్షలు తయారీ రంగం, సేవా రంగంలో రూ.20 లక్షలుగా ఉంటుందని తెలిపారు. 2023-2024 సంవత్సరానికి పిఎంఇజిపి దరఖాస్తులను జిల్లా పరిశ్రమల కేంద్రం, జనరల్ మేనేజర్ స్వీకరిస్తున్నారని తెలిపారు. ఆసక్తిగల పారిశ్రామికవేత్తలు ఆన్లైన్‌లో https://www.kvicon-line.gov.in/pmegpeportal/pmegphome/index.jsp దరఖాస్తును జిల్లా పరిశ్రమల కేంద్రానికి అందజేయవచ్చని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 73825 60676, 89850 63960, 84998 82892 సెల్ నెంబర్లలో సంప్రదించవచ్చని జిఎం సుధాకర్ ఆ ప్రకటనలో తెలిపారు.



నిరుపేదలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ గోపాలకష్ణ

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశకి-.చల్లపల్లి : సమాజం పట్ల బాధ్యతతో పురిటిగడ్డ ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ స్వచ్ఛంధ సంస్థ ద్వారా సంస్థ డైరెక్టర్ డా.వేములపల్లి సురేష్ అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని చల్లపల్లి తహశీల్దార్ కె.గోపాలకష్ణ అన్నారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డ ఐవీఎం ఆధ్వర్యంలో స్థానిక కోమలా నగర్, నారాయణ రావు నగర్ ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేదలు, చిత్తుకాగితాలు ఏరుకుని జీవించే వారికి 70 మందికి నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న తహశీల్దార్ గోపాలకష్ణ, ఐవీఎం సురేష్ తో కలిసి పేదలకు సరుకులను అందచేశారు. ప్రతినెలా ఐవీఎం సహాయం అందించటం పట్ల పేదలు ఐవీఎం సంస్థకు, డైరెక్టర్ సురేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన ఉత్సవాలు

ప్రజాశక్తి-గన్నవరం : పాత గన్నవరం లోని శ్రీ లక్ష్మీ తిరుప ´తమ్మ ఆలయంలో గత నెల రోజులుగా జరుగుతున్న ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఆలయ కమిటీ నిర్వాహకులు జిరాక్స్ శ్రీధర్ రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు గ్రామోత్సవం జరిపారు. విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు వేడుకల్లో పాల్గొని సన్మానించారు. సుహాసినీ స్రీలు గ్రామోత్సవంలో పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలు సమర్ధవంతంగా అందించాలి

ప్రజాశక్తి-గన్నవరం : వాలంటీర్లు సమర్ధవంతంగా పనిచేయాలని మీ పనిలో బాధ్యతగా వ్యవహరించాలని కేసరపల్లి సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీ మౌనిక అన్నారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయ ఆవరణలో జగనన్న సురక్ష పథకంపై ఆశా వర్కర్లు వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. దీనిలో ఆమె మాట్లాడుతూ... సమర్ధవంతంగా పనిచేసే ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించాలని పేర్కొన్నారు. ఆరోగ్యం చాలా విలువైనదని దానిని ఉచితంగా అందించడానికి ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం తీసుకు వచ్చినదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో నిర్లక్ష్యం చేస్తే చూస్తూ ఊరుకోను అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక పాల్గొన్నారు.

చెత్తబుట్టల పంపిణీ : గన్నవరం పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నామని దానికి ప్రజలు కూడా సహకరించాలని సర్పంచ్ నిడమర్తి సౌజన్య కోరారు. శుక్రవారం పంచాయితీ కార్యాలయంలో చెత్తబుట్టలను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ తడి పొడి చెత్తలను విడివిడిగా ప్లాస్టిక్ డబ్బాలలో వేసి పారిశుధ్య కార్మికులకు అప్పగించాలన్నారు. ప్రతిరోజు చెత్త సేకరణకు కార్మికులు ఇళ్లకు వస్తున్నారని వారికి ఈ చెత్తను అందజేస్తే విడివిడిగా తీసుకువెళ్లి, తడి చెత్తను ఎరువుల తయారీకి వినియోగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి కలపాల లక్ష్మి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ మౌనిక

స్కూల్ గేమ్స్‌లో 62 మంది ఎంపిక



పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- ఘంటసాల : స్థానిక మహాత్మాగాంధీ జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన మండల స్థాయి స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీరంగవల్లి, ఎంఈవో మోమిన్ శుక్రవారం ప్రారంభించారు. మొత్తం 120 మంది బాలబాలికలు వివిధ క్రీడాంశాల్లో పాల్గొనగా, 62 మంది బాలబాలికలు ఎంపికయ్యారు. కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో, టెన్నికాయిట్, యోగా, త్రో బాల్ పోటీలు నిర్వహించి సామర్థ్యం కలిగిన 62 మందిని ఎంపిక చేసినట్లు వ్యాయామోపాధ్యాయులు వి.వి.పిచ్చేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమాలను వ్యాయామోపాధ్యాయులు వివి.పిచ్చేశ్వరరావు, బి.వెంకటేశ్వరరావు, జి.మారుతి, శేషగిరి పర్యవేక్షించారు.

ముగిసిన మండల స్థాయి ఆటల పోటీలు



ప్రజాశక్తి-గన్నవరం : **మండల స్థాయి అథ్లెటిక్స్ పోటీలు :** గన్నవరం మండల స్థాయి అద్లెటిక్స్ పోటీలు పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాగణం లో నిర్వహించారు. గన్నవరం మండలం లోని 10 పాఠశాలల నుండి సుమారు 300 మంది బాల,బాలికలు .ఈ పోటీలకు హాజరైనారని గన్నవరం మండల క్రీడల సమన్వయ కర్త ధనియాల నాగరాజు తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారు నియోజక వర్గ స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారని ఆయన తెలిపారు.కాగా 100మీటర్లు, 200మీటర్లు, 400మీటర్లు, 600 మీటర్లు 800 మీటర్లు 1500 మీటర్లు, 3000 మీటర్ల పరుగు పందెం పోటీలు జరిగాయి. అలాగే షాట్ పుట్, డిస్కస్ త్రో,జావలెన్ త్రో, లాంగ్ జంప్, హై జంప్ తదితర క్రీడాంశములలో అండర్ 14,17బాల బాలికలు పోటీలు నిర్వహించినట్లు నాగరాజు తెలిపారు. పతకాలను గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మడుపల్లి బాలకష్ణా రావు బహుకరించారు.

17న బాలబాలికల చెస్ పోటీలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : లిటిల్ చెస్ అకాడమి, ది విజయవాడ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ ఆదివారం మైలవరంలోని వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు ఎన్‌టిఆర్ జిల్లా అండర్ -13 బాల, బాలికల చదరంగం పోటీలను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి మందుల రాజీవ్ తెలిపారు. ఈసందర్భంగా పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను నగరంలోని సంస్థ కార్యాలయంలో ఆవిష్కరించారు. రాజీవ్ మాట్లాడుతూ పోటీలో పాల్గొనే విద్యార్థులకు భోజన సదుపాయం కూడా కల్పిస్తున్నామని తెలిపారు. ఈపోటీలలో గెలుపొందిన మొదటి రెండు స్థానాలలో నిలిచిన బాల బాలికలకు రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. మైలవరం నందు మొదటిసారిగా జరుగుతున్న ఈపోటీలకు పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభకను కనపరచాలన్నారు. అలాగే అండర్ -7, అండర్ -9, అండర్ -11 విభాగాలలోని చిన్నారులకు కూడా ప్రత్యేకంగా పోటీలను నిర్వహించి బహుమతులు అందచే యనున్నట్లు తెలిపారు. పోటీలకు సంబంధించిన వివరాలకు 90 30 30 8811 ఫోన్ ద్వారా సంప్రదించాలని కోరారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించాలి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థులలో శాస్త్రీయ పరిశోధన పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా సైన్సు ఆఫీసర్ మైనం హుస్సేన్ అన్నారు. 31వ జాతీయ బాలల సైన్సు కాంగ్రెస్ ప్రాజెక్టుల నమూనా సందర్భంగా ఎంపికచేయబడిన ఉపాధ్యాయులకు నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాలలో శుక్రవారం ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా మైనం హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులలో ఎన్నో అద్భుతమైన సృజనాత్మక శక్తి దాగి ఉందని దానిని వెలికితీసి మంచి సైన్సు ప్రాజెక్టులు రూపొందించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈసంవత్సరం సైన్సు ప్రాజెక్టులకు సంబంధించి ఆరోగ్యంశ్రేయస్సు కోసం పర్యావరణ వ్యవస్థను అర్థం చేసుకోవడం అనే అంశంపై ప్రాజెక్టులను రూపొందించాల్సి ఉంటుందన్నారు. గతంలో కూడా మన జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయి సైన్సు ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనపరచి పతకాలు సాధించారని తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ వారు నివసించే ప్రాంత సమస్యపై శాస్త్రీయ పరిశోధన చేసి పరిష్కారం చూపే విధంగా ప్రాజెక్టులు ఉండాలని ఆవిధంగా ఉపాధ్యాయులు విద్యార్థుల చేత చేయించాలన్నారు. విద్యార్థులు గైడ్ టీచర్ సహాయంతో ఎంచుకున్న ఉప అంశానికి అనుగుణంగా సర్వే, పరిశీలన, ప్రశ్నావళి, కేస్ స్టడీస్ ఆధారంగా ప్రాజెక్టులను రూపొందించి రిపోర్టు తయారు చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. అక్టోబరు చివరి వారంలో జిల్లా స్థాయి పోటీలు జరుగుతాయని, జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరచిన వారికి రాష్ట్రస్థాయి సైన్సు ప్రదర్శనకు అర్హత సాధిస్తారన్నారు..ఈకార్యక్రమానికి ఆంధ్రా లయోలా కళాశాల ప్రొఫెసర్ బి.శివకుమారి రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మూడో రోజూ రిలే దీక్షలు



గన్నవరంలో...



మచిలీపట్నంలో...

ప్రజాశక్తి-గుడివాడ : చంద్రబాబు అరెస్టుకు నిరసనగా గుడివాడలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో 3వ రిలే నిరహరదీక్షలు కోనసాగుతున్నాయి. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో గుడ్లవల్లేరు మండల నాయకులు రిలే నిరహర దీక్షలు చేస్తున్న వారికి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు. రాష్ట్ర మహిళా నాయకురాలు సాయిన పుష్పవతి, టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారయన, సర్పంచ్ కాకర్ల సురేష్ పాల్గొన్నారు. అలాగే టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము అధ్వర్యంలో శుక్రవారం అయన స్వగృహం వద్ద 3వ రోజు రిలే నిరహర దీక్షలను నిర్వహించారు. ఈ దీక్షలో జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, కోదమల గంగాధర్, వేమూరి త్రినాధ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే చంద్రబాబు జైలు నుండి త్వరగా బయటికి రావాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, తెలుగు మహిళా రాష్ట్ర నాయకురాలు సాయిన పుష్పవతి దంపతుల అధ్వర్యంలో స్థానిక గౌరిశంకర(చిన్న శివా లయం) దేవస్థానంలో కుంకుమర్చనతో ప్రతేక పూజలు చేశారు.

టిడిపి, జనసేన కలయిక చారిత్రక అవసరం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈ రాక్షస పాలన నుండి రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను కాపాడాలంటే తెలుగుదేశం, జనసేన కలసి పోరాడాల్సిన ఆవాసం వుందని మాజీమంత్రి కొల్లు రవీంద్ర పేర్కోన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న బాబుతో మేము రిలే నిరాహార దీక్షలో వున్నా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులూ నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేసి తదుపరి ఉమ్మడిగా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి కొల్లు రవీంద్ర,, జనసేన జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకష్ణ, జనసేన నియోజక వర్గ ఇంచార్జి బండి రామకష్ణ మరియు పార్టీ నాయకులు మాట్లాడారు. టిడిపి ,జనసేన నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో మూడవరోజు ఆయన కుటుంబ సభ్యులు ఆయన సతీమణి విజయలక్ష్మి మండలి వెంకట్రాం సతీమణి సాయి సుప్రియల తో సహా తెలుగు మహిళలు దీక్షలో పాల్గొన్నారు. దీక్షలను పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండ లి వెంకట్ రామ్ దీక్షలో పాల్గొన్న వారి మెడలలో దండలు వేసి దీక్షలు ప్రారంభించారు. అనంతరం సాయంత్రం బుద్ధ ప్రసాద్ నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. తెలుగు మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి పైడి పాముల కృష్ణకుమారి, నియోజకవర్గ అధ్యక్షురాలు బండే కనకదుర్గ, అవనిగడ్డ మండల మహిళా అధ్యక్షురాలు యాసం లంకమ్మ, మోపిదేవి ఎంపీపీ రావి దుర్గా వాణి, చల్లపల్లి ఎంపీపీ కోట విజయ రాధిక, బొబ్బర్లంక సర్పంచ్ బప్పలపూడి భవాని, కే కొత్తపాలెం సర్పంచ్ మాధవి, మాజీ జడ్పీటిసి తుమ్మల వరలక్ష్మి, మాజీ ఎంపీపీ మారల జయలక్ష్మి, మాజీ వైస్ ఎంపీపీ బి నాగమణి, ఎంపిటిసి పైడిపాముల స్వప్న లతోపాటు నియోజకవర్గ నలుమూలల నుండి మహిళలు దీక్షలో పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** మండలంలోని వీరంకిలాకు వద్ద తెలుగుదేశం పార్టీ నిరసన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈకార్యక్ర ´మంలో పామర్రు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార రాజా, మాజీ ఎంపీపీ మోటూరు వెంకట సుబ్బయ్య, లింగంలేని రామారావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ ముల్లపూడి సునీత, దామెర్ల హేమవతి, మాజీ సర్పంచ్ నాదెళ్ల శశికళ, మండల జనసేన అధ్యక్షులు కిరణ్ రామబ్రహ్మం, ఏడుకొండలు, ఆలీ, మర్రివాడ సర్పంచ్ ఫ్రాన్సిస్, వేల్పూరు సర్పంచ్ దిలీప్‌కుమార్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని, అక్రమ కేసుల నుంచీ బయటపడి త్వరగా జైలు నుంచీ రావాలని కోరుతూ చల్లపల్లిలో టీడీపీ నేతలు, ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చల్లపల్లి నారాయణ నగర్ గౌసియా మసీదులో శుక్రవారం మధ్యాహ్నం టిడిపి నాయకులు, ముస్లిం సోదరులు కలిసి చంద్రబాబు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్సులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ నబీఘోరీ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** మండల టీడీపీ ఆధ్వర్యంలో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రిలే నిరాహారదీక్ష జరిపారు. టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారకరామారావు కుమారుడు నందమూరి రామకృష్ణ, జనసేన, వామపక్షాల నాయకులు సంఘీభావం తెలిపారు. **ప్రజాశక్తి-కోడూరు :** కోడూరులోని మసీదులో టిడిపి నేతలు ప్రార్థనలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, రామకష్ణాపురం మాజీ సర్పంచ్ అభ్యర్థి పాండు రంగారావు, పూతబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ :** తెలుగు దేశం పార్టీ మచిలీపట్నం నియోజవర్గం నేను సైతం బాబుతో ఏర్పాటు చేసిన నిరసన దీక్షలో మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకష్ణ పాల్గొని మద్దతు తెలిపారు. జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, మండల అధ్యక్షుడు గల్లా తిమోతి జనసేన పార్టీ జిల్లా నాయకులు వంపుగడవుల చౌదరి, జన్ను నాగరాజు, డివిజన్ ఇన్చార్జిలు నాయకులు, పినిశెట్టి వేణు, కర్రీ మహేష్, కొట్టే వెంకట్రావు, మణి బాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** స్థానిక టీడీపీ నాయకులు శుక్రవారం చేపట్టిన శాంతియుత ఆందోళనలో జనసేన పార్టీ నాయకులు పాల్గొని మద్దతు పలికారు. టీడీపీ నాయకుడు దేవినేని గౌతమ్, స్మిత, కొండలు, వెంకటేశ్వరరావు, రామకష్ణ, పలువురు పార్టీ నాయకులు, జనసేన నాయకులు బొప్పన శివప్రసాద్, ఆదినారాయణ, ఓంకార్ పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పోటీల్లో 'శ్రీవిద్య' ప్రతిభ

ప్రజాశక్తి-నందిగామ: రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నందిగామ శ్రీవిద్య సిబిఎస్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ నెల 12వ తేదీన జరిగిన తూర్పుగోదావరి జిల్లా కాకినాడ జిల్లా పరిషత్ హై స్కూల్ హాల్లో జరిగిన పోటీల్లో ఎన్టీఆర్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించడానికి కష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవ సతీష్ బాబు, ప్రెసిడెంట్ ధనియాల నాగరాజు ప్రోత్సహించారు. ఎన్టీఆర్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు అండర్ టెన్ కేటగిరిలో జి.సాత్విక్ కష్ణ ప్రత్యేక విభాగంలో ప్రతిభ కనబరచి రజిత పతకం, గ్రూపు విభాగంలో కాంస్య పతకం సాధించారు. అండర్ 12 కేటగిరిలో మహమ్మద్ సఫాన్ షాబాజ్, జి సాంబశివరావు, ఎన్ తారక రామ్, ఎస్ గోపాలకష్ణ, కాంస్య, రజత పతకాలు సాధించారు. పాఠశాల ప్రెసిడెంట్ కందుల మల్లికార్జునరావు, డైరెక్టర్ రాము రవి, ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు వి.హరి కుమార్‌లు విజేతలను శుక్రవారం అభినందించారు.

నాడునేడు పనులను పూర్తి చేయాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్‌ఎఫ్‌ఐ చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర శుక్రవారం తొమ్మిదో రోజు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో సాగింది. ప్రభాస్ కాలేజ్ వద్ద ఆటో వర్కర్ యూనియన్ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం నియోజకవర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మున్సిపల్ పాఠశాల, ప్రభుత్వ హాస్టలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఎస్‌ఎఫ్‌ఐ సంఘర్షణ సైకిల్ యాత్రలో భాగంగా జిల్లాలో 7 నియోజకవర్గాల్లో 10 రోజులు పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్లో సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, మెస్ ఛార్జీలు పెంచాలని, పెండింగ్లో ఉన్న కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలనీ, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో, మున్సిపల్ పాఠశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని, పిజిలో తీసుకొచ్చిన జీవో నెంబర్ 77ను రద్దు చేసి విద్యా దీవెన అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఈ సైకిల్ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.గోపినాయక్, సిహెచ్. వెంకటేశ్వరరావు, విజయవాడ నగర కార్యదర్శి కే.మన్మధ, అధ్యక్షులు టి.కుమారస్వామి, నాయకులు బి.మాధవ్, రిజ్వన్, పునీత్ వర్మ, చిన్నారి, జ్వలిత, రాణి, సంపూర్ణ, హేమంత్, గంగాధర్, జోగారావు తదితరులు పాల్గొన్నారు.



విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో సాగుతున్న యాత్ర



శ్రీనివాసరావుకు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-సింగ్‌నగర్ : 22 సంవత్సరాలుగా విద్యాబోధనలో ఉన్న ఎకెటిపి నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో బైలాజికల్ సైన్స్ టీచరుగా పని చేస్తున్న మామిడి శ్రీనివాసరావుకు గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసింది. పాఠశాల అనంతరం, సెలవు దినాల్లో హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామానికి చెందిన 20 మంది విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్‌తో పాటు పాఠశాల, కాలేజీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, ఎక్సెన్స్ ఇన్ స్టడీస్ క్లాసులు తీసుకుంటున్నారు. సైన్స్ పరంగా విద్యార్థులకు వ్యాసరచన, డిబేట్, డ్రాయింగ్ వంటి పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందుకు గుర్తింపుగా అందజేసిన డాక్టరేట్ డిగ్రీని ఆయన అందజేశారు. ఉపాధ్యాయుల దినోత్సవం రోజున శ్రీనివాసరావు ఎన్టీఆర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు.

'బార్' ప్రతిష్టను పెంచుతా

నందిగామ బార్ అసోసియేషన్ కార్యదర్శి పి.ప్రకాష్

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ బార్ అసోసియేషన్ పటిష్టతకు కృషి చేస్తానని నందిగామ బార్ అసోసియేషన్ కార్యదర్శి పి.ప్రకాష్ పేర్కొన్నారు. న్యాయవాద దినోత్సవ సందర్భంగా శుక్రవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. నందిగామ కోర్టు పరిధిలో న్యాయవాదులు అందరూ ఐక్యంగా, సమిష్టిగా ఉండేలా పనిచేస్తున్నామని చెప్పారు. కక్షిదారులకు మెరుగైన న్యాయ సేవలు అందిస్తున్నామని చెప్పారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నామని చెప్పారు. నందిగామలో కోర్టు భవనాలు పూర్తయ్యాయని త్వరలో ప్రారంభోత్సవం చేసుకుంటామని చెప్పారు. నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బండి మల్లికార్జునరావు సహకారంతో మరింత ముందుకు పోతున్నట్లు చెప్పారు. అందరికీ న్యాయవాద దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



అందరికీ అందుబాటులో న్యాయ సేవలు

సీనియర్ న్యాయవాది, ఎజిపి దర్శి అర్జున

ప్రజాశక్తి- నందిగామ : పేద ప్రజలకు ఉచితంగా న్యాయ సేవలందిస్తున్నట్లు నందిగామ 16వ కృష్ణాజిల్లా అదనపు న్యాయస్థానం ఎజిపి, సీనియర్ న్యాయవాది దర్శి అర్జున అన్నారు. న్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ నందిగామ కోర్టుకు వచ్చే కక్షిదారులకు పేదవారికి ఉచితంగా ప్రభుత్వం తరపున న్యాయసేవలు అందించడం జరుగుతుందన్నారు. సివిల్ క్రిమినల్ కేసులు దీర్ఘకాలం పెండింగ్లో లేకుండా తక్షణమే పరిష్కరించడానికి తమ వంతు కషి చేస్తున్నామన్నారు. ఎటువంటి ధనాపేక్ష లేకుండా సామాన్య ప్రజలకు పేదవారికి న్యాయం చేయడమే తమ కర్తవ్యం అని పేర్కొన్నారు. అందరికీ న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



సుప్రీం, హైకోర్టు తీర్పులన్నీ అన్వయించలేం

సీనియర్ న్యాయవాది విష్ణుభొట్ల లక్ష్మీనారాయణ



విజయవాడ : హైకోర్టు, సుప్రీం కోర్టుకు సంబంధించిన తీర్పుల ప్రకారం మన కేసు కూడా అలా అవుతుందా అని చాలా మంది అడుగుతున్నారని ప్రముఖ సీనియర్ న్యాయవాది (విజయవాడ) విష్ణుభొట్ల లక్ష్మీనారాయణ తెలిపారు. న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. 'ఈ మధ్యకాలంలో సుప్రీంకోర్టు మ్యూచువల్‌గా విడాకులు పొందే విషయంలో ఆరు నెలలు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా వారికి ఉన్న విస్తృత అధికారాన్ని ఉపయోగించి విడాకులు మంజూరు చేస్తూ తీర్పు ఇచ్చింది. ఆ కేసుకు సంబంధించి వచ్చిన వార్తల ఆధారంగా ఎంతోమంది కక్షిదారులు, ప్రజలు సుప్రీంకోర్టు వారు ఇచ్చిన తీర్పు ప్రకారం ఇక విడాకులు కొరకు ఆరు నెలలు వేచి ఉండవలసిన అవసరం లేదు కదా అప్లై చేసిన వెంటనే విడాకులు వస్తాయి కదా అని కొత్తగా పెళ్లయిన జంట సైతం అడుగుతున్నారు. సుప్రీంకోర్టు మరికొన్ని హైకోర్టులు కూడా ఆయా కోర్టుల్లో విచారణకు వచ్చిన కేసుల్లో 'విడాకులు కోరే జంట నడుమ కోలుకోలేని విభేదాలు సమస్యలు పరిష్కారం కాని స్థితి వచ్చినప్పుడు ఒకరిపై ఒకరు క్రిమినల్ కేసులు వేసుకోవడం" వంటి సందర్భాల్లో చట్టంలో చెప్పబడిన ఆరు నెలలు సమయం ఇవ్వకుండానే వారికి మాత్రమే ఉన్న విస్తృత అధికారాన్ని వినియోగించి విడాకులు మంజూరు చేస్తూ తీర్పులు ఇచ్చాయి. కానీ సదరు తీర్పులు యధాతథంగా మన కేసుకు అన్వయించుకోలేము. కానీ ఫ్యామిలీ కోర్టులో కూడా పై కేసుల వల్ల ఎన్నో సంవత్సరాలుగా భార్యాభర్తల మధ్య విభేదాలు పరిష్కరించుకోలేని తగాదాలు ఇంక కలిసి ఉండలేమని నిర్ణయించుకున్నప్పుడు దానికి తగ్గ ఆధారాలు కోర్టు వారి దృష్టికి తీసుకొని వెళ్ళినప్పుడు చాలా సందర్భాల్లో ఫ్యామిలీ కోర్టు వారు కూడా సదరు ఆరు నెలల పరివర్తన సమయాన్ని విస్మరించి విడాకులు మంజూరు చేస్తారు. సుప్రీంకోర్టు ఆ విడాకుల కేసులో ఇచ్చిన తీర్పు దేశ ప్రజలందరికీ అన్వయించలేము అది ఆ కేసు వరకే చెల్లుబాటు అవుతుంది.